

16వ పేజీలో...

## పోలింగ్ ప్రక్రియకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 22, నవంబర్ 2023 16 పేజీలు



# పట్టు లేని భట్టీని గెలిపిస్తే..

# ప్రయోజనం లేదు

### మధిర ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

**మధిర, నవంబర్ 21 ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గానికి ఆర్నెల్లకోసారి చుట్టంచూపుగా వచ్చిపోయే పట్టులేని భట్టివిక్రమార్కను గెలిపిస్తే ప్రయోజనం ఏమీ ఉండదని సీఎం కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ధరణి'ని బంగాళాఖాతంలో పాతరేస్తామని, కొత్తగా 'భూమాత' యాప్ తీసుకువస్తామని భట్టివిక్రమార్క అంటున్నాడని, ధరణిని తీసేస్తే రైతుబంధు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్నీ కష్టాలే కొనసాగాయన్నారు. 50ఏళ్ళు పాలించిన కాంగ్రెస్‌పార్టీ పాలనంతా మోసాలతోనే సాగిందని, తెలంగాణ అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం బిఆర్ఎస్

- బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మధిర నియోజకవర్గానికి 'దళితబంధు'
- 'సీతారామ'తో మధిరకు పుష్కలంగా నీరందిస్తా
- కాంగ్రెస్ పాలనంతా మోసాలతోనే..
- రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్‌దే ప్రభుత్వం
- 'బోడేపూడి'ని గుర్తు చేసిన సీఎం కేసీఆర్
- దళితుల అభ్యున్నతికి కృషిచేస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే



2 లో..



# హోం ఓటింగ్.. ప్రారంభం

### తొలి రోజు 268 మంది వినియోగం

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21 - ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో 80ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటివద్ద ఓటింగ్ (హోం ఓటింగ్)ను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 21, 22 తేదీల్లో జిల్లాలో చేపట్టిన ఇంటి వద్ద ఓటింగ్‌లో 268మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు.

-నియోజకవర్గాల వారిగా ఓటింగ్ ఇలా(21వతేదీన):

| నియోజవకర్గం | వయోవృద్ధులు | దివ్యాంగులు |
|---|---|---|
| పినపాక : | | |
| ఇల్లెందు : | 44 | 09 |
| కొత్తగూడెం : | 40 | 06 |
| అశ్వరావుపేట: | 82 | 28 |
| భద్రాచలం : | 43 | 16 |
| మొత్తం : | 209 | 59 |

16 లో..

# వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- కలెక్టర్ ప్రియాంక ఆల

16వ పేజీలో...

# ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా పాటించాలి

-పినపాక జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్



8వ పేజీలో...

# బూటకపు ఎన్నికలను బహిష్కరించండి

-బీఆర్ఎస్‌ను తరమండి.. ప్రతిపక్ష పార్టీలను నిలదీయండి

-మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్



9వ పేజీలో...

# పట్టు లేని భట్టిని గెలిపిస్తే ప్రయోజనం లేదు

పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో ఆత్కూర్ గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాదసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కెసిఆర్ సచ్చుడో లేదా తెలంగాణ వచ్చుడో అన్న రీతిలో తెగించి 14ఏళ్ళు పోరాడితే తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిందన్నారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు పేదలు, దళితులు, రైతాంగం పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుచేసుకోవాలన్నారు. ఆనాటి పరిస్థితులను మధిర ఎమ్మెల్యేగా ఉన్న బోడేపూడి వెంకటేశ్వరరావు ఎండిపోయిన ధాన్యం ఫసళ్ళను తీసుకువచ్చి అసెంబ్లీలో చూపి రైతుల గోడును తన బాధగా చెప్పేవారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రత్యేక ప్రణాళికతో అన్నివర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కృషిచేస్తు న్నామని, 24గంటల కరెంట్,ఆయకట్టుకు నీటిని అందించేందుకు చేసిన శ్రమ నేడు దేశంలోనే రైతన్నల కృషిద్వారా ధాన్యం ఉత్పత్తిలో 3కోట్ల మె,టన్నుల తో అగ్రబాగాన ఉన్నామన్నారు. అలాగే తలసరి విద్యుత్ వినియోగం పెరిగిందని, తలసరి ఆదాయంలో దేశంలోనే ఫస్టున్నామన్నారు. అలాగే ప్రధాని మోడి స్వంత రాష్ట్రంలో కూడా లేని విధంగా ఇంటింటికి నల్లాను ఏర్పాటుచేసి తాగునీటి ఇబ్బందులను లేకుండా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మరో కోటి మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తామని, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మధిర నియోజకవర్గానికి పుష్కలంగా సాగు,తాగునీటిని అందిస్తామన్నారు. మధిర ప్రాంతం చైతన్యవంతమైనదన్న కెసిఆర్ మధిర నాది ఈప్రాంతంఅభివృద్ధి బాద్యతతనదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఊరు,ప్రతి ఇల్లు తనదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న దళితులందరి సంక్షేమం అభివృద్ధి చేయాలన్న తలంపుతో విద్యా, ఉపాధిరంగాల్లో ప్రయివేటు



రంగంలో, రిజర్వేషన్లను కల్పించామని, వజ్రాలు, వైఢూర్యాల్లాంటి విద్యార్థుల ఉన్నత విద్యకు విదేశీవిద్యకు ప్రత్యేక నిధులతో ప్రోత్స హి స్తున్నామన్నారు. ఈక్రమంలోనే దళితబంధు ను తీసుకువచ్చానని, పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేసి దానిలో మధిర నియోజకవర్గంలోని చింతకానిని ఎంపిక చేసామని, దీనికోసం స్థానిక ఎమ్మెల్యే భట్టివిక్రమార్క తనను అడగలేదని, ఎవరు ధర్నాలు చేయలేదని పేర్కొన్నారు. మధిరలో దళితసామాజిక వర్గం ఎక్కువ అని, ఈవర్గాలు 50ఏళ్ళలో కాంగ్రెస్‌పార్టీ పాలనలో దళితబంధు లాంటి కార్యక్రమాన్ని తీసుకువస్తే ఈవర్గాలు వెనుకబాటులో ఉండేవా అని ప్రశ్నించిన ఆయన ఈవిషయాన్ని దళితవర్గాలు ఆలోచించాలని అన్నారు. రాష్ట్రంలో దళిత బంధును దఫదఫాలుగా అమలుచేస్తామన్న సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌ని గెలిపిస్తే మధిర నియోజవర్గానికి పూర్తిస్థాయిలో దళితబంధును వర్తింపచేస్తామని హామీ ఇచ్చారు.

మధిర ప్రజలు గెలిపిస్తే చుట్టంచూపుగా ఆర్నెళ్ళకోసారి వచ్చిపోయే మధిరపై పట్టిలేని భట్టివిక్రమార్కను గెలిపిస్తే ప్రయోజనం ఏమి ఉండదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ధరణి'ని బంగాళాఖాతంలో పాతరేస్తామని, కొత్తగా 'భూమాత' యాప్ తీసుకు వస్తామని భట్టివిక్రమార్క అంటున్నాడని, ధరణిని తీసేస్తే రైతుబంధు ఎలావస్తుందని ప్రజలను ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే మూడుగంటల కరెంట్ ఇస్తానంటున్నారని, మీకందరికి రైతుబంధు కావాల్నా వద్దా, 24గం.ల కరెంట్ కావాల్నా వద్దా అన్ని ప్రజల్ని సిఎం ప్రశ్నించారు. యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని బాగుచేసుకోవాలన్న లక్ష్యంతో మానవతా దృక్పదంతో రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కంటివెలుగు, కెసిఆర్‌కిట్, రైతుబంధు, మహిళల సంక్షేమానికి పథకాలను రూపొందించి అమలుచేస్తున్నామన్నారు. తానిప్ప టివరకు 70నియోజకవర్గాల్లో పర్యటించానని, తాను వెళ్ళిన ప్రతిప్రాంతంలో బిఆర్ఎస్‌కె ప్రజలు మద్దతుగా ఉన్నారని, రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేదిలేదు సచ్చేదిలేదని, వారికి వస్తే ఓ20సీట్లు వస్తాయని ఎద్దేవా చేసారు. ప్రజలు అభ్యర్థి గుణగణాలు, వ్యక్తిత్వం, పనితీరును చూడాలని, అభ్యర్థి పార్టీ ప్రజల పట్ల ఉన్న దృక్పదం,ప్రజలు,సామాన్యులు,రైతుల పట్ల వైఖరి ఏమిటనేది పరిశీలించి ఓటువేయాలని కోరారు. మధిర అభివృద్ధి మీచేతుల్లో మీరు వేసే వజ్రాయుధమైన ఓటుపై అధారపడి ఉన్నదన్నారు. సౌమ్యుడు,మీమద్యే ఉండేవాడు అయిన మధిర బిఆర్ఎస్ అభ్యర్థికమల్‌రాజ్ ని గెలిపించాలని, ఇక్కడ గెలిచిన పార్టీనే హైదరాబాద్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుం దన్నారు. మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాలకమల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన ఈసభలో ఖమ్మం ఎంపి నామానాగేశ్వరరావు, సీడ్స్ కార్పో. ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామధు, మాజీ మంత్రిసంభాని చంద్రశేఖర్, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, వైస్ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్‌ఛైర్ పర్సన్ మొండితోకలత, వైస్‌ఛైర్మన్ శీలంవిద్యాలత, ఆత్మఛైర్మన్ గుర్రం రామారావు, ఎఎంసి ఛైర్మన్ బంధంశ్రీనివాసరావులతో పాటు పలువురు ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు అత్యవసర సేవల కింద విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. వెబ్ క్యాస్టింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని తెలిపారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతిరోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతిరోజు నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, నోడల్ అధికారులు సునంద, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## లింగ బసవేశ్వర స్వామి సెంటిమెంట్

- నేతలు పూజలు ఇక్కడ నుండే షురూ..
- మాధవరెడ్డి నుంచి అనవాయితీ..
- పూజ ఫలితం ఎవ్వరికి దక్కేనో



**బీబీనగర్, నవంబర్ 21 ప్రభాతవార్త :** భువనగిరి నియోజవర్గం బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయం ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. తెలంగాణ రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల ప్రజలకు ఇలవేల్పుగా నిల్చిన శ్రీ లింగ బసవేశ్వర స్వామి. భువనగిరి నియోజకవర్గం సంబంధించి నామినేసన్ దాఖలు చేయడానికి వెళ్లే ముందు అభ్యర్థులు ఇక్కడి స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి సన్నిధిలో నామినేషన్ పత్రాలకు పూజలు చేపట్టిన పిదప నామినేసన్ దాఖలు చేసే ఆనవాయితీ కొనసాగుతున్నది. మాజీ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో పూజ నిర్వహించిన అనంతరం నామినేసన్ దాఖలు చేసి విజయం సాధించారు. 1985.1989,1994,1999 లల్లో ఆలయంలో పూజలు నిర్వహించారు మాధవరెడ్డి, తర్వాత ఉమా మాధవరెడ్డి సైతం 2001,2004 కూడా ఇదే ఆనవా యితీ కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత 2014,2018లల్లో పైళ్ల శేఖర్‌రెడ్డి కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయం సాధించారు. 2023లో నిర్వహించే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిలు సైతం అదే ఆనవా యితీని కొనసాగిస్తూ ముందు కు కొనసాగు తున్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికలు ఎవ్వరు విజయం సాధించనున్నారో మరో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.





## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పారదర్శకంగా జరగాలి

**ప్రభాతవార్త సూర్యాపేట :** ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్ విధివిధానాలపై నియమించిన నాలుగు నియోజకవర్గాల ఓటింగ్ బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాదారణ పరిశీలకులు డా.కౌశింగన్, బాలకిషన్‌ముండా, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించిందన్నారు. జిల్లాలోని సూర్యాపేటకు ఐదు, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజూర్‌నగర్13, మొత్తంగా 35 బృందాలను నియమించామన్నారు. ఈ బృందాలన్ని రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పనిచేస్తారన్నారు. ఓటర్ అందరికి ముందస్తుగా బిఎల్‌ఓల ద్వారా, ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఇంటికి వెళ్లినప్పుడు లేకపోతే మరొకసారి వెళ్లాలన్నారు. వీడియోగ్రఫీ ఉండాలని సూచించారు. కమిటీలో పిఓ, ఎపిఓ, వీడియోగ్రాఫర్‌లు, మైక్రోఅబ్జర్వర్లు, పోలింగ్ ఎజెంట్, బందోబస్తులో పోలీసులు ఉండనున్నట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో 23, 24తేదీలలో అందుబాటులో లేనివారు 25న ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటింగ్‌కు భంగం కలిగితే ఆర్‌పి చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు డాక్టర్ కౌశింగన్ మాట్లాడుతూ 80సంవత్సరాలు దాటిన వృద్ధులు దివ్యాంగులకు కల్పించిన సదుపాయాన్ని వినియోగించుకోవాలని కమిటీకి పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు బాలకిషన్‌ముండా మాట్లాడుతూ 12డి ద్వారా అందిన దరఖాస్తులన్నింటిని పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని, ఈసిఐ నిబంధల ప్రకారం కమిటీలు పూర్తిస్థాయిలో ఓటింగ్ జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు...బాధలు తెలిసినోన్ని....
# ఆలోచించండి ఓటెయ్యండి - ముఖ్యమంత్రి కెసిఆర్

### శపథాలు కాదు....ప్రజలకు పనులు చేయాలి
### ఆయకట్టుకు సాగర్ నీళ్ల పదిరోజులు వదులుతాం
### మంచి భవిష్యత్తుకోసం యువత బిఆర్ఎస్‌ను గెలిపించాలి
### సభ సక్సెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ప్రజా ఆశీర్వాద సభ

**గరిడేపల్లి, హుజుర్‌నగర్ టౌన్, ప్రభాతవార్త**
నాగలి పట్టినోన్ని...కరెంటుకోసం పొలం కాడ పండినోన్ని..నేను కూడా కాపునే 26బోర్లు వేసిన....రైతల కష్టాలు,,,నష్టాలు,,,బాధలు తెలిసినోన్ని..ఆలోచించండి ఓటెయ్యండి..అని ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నారు. మంగళవారం హుజుర్‌నగర్‌లో జరిగిన బహిరంగసభలో కెసిఆర్ ఈవాఖ్యలు చేశారు..పోటి చేసే అభ్యర్థిని కాదు ఆయన వెనుక ఏపార్టీ ఉంది.. ఎలాంటి లక్ష్యాలతో పనిచేస్తుంది..పార్టీ వైఖరేంది.. దృక్పదం ఏమిటని చూసి నలుగురు కలిసి చర్చించి ఓటెయ్యండి కోరారు.గాలి మాటలు వినకండి ఎన్నికలొచ్చినయి..గత్తరగత్తర కాకండి మంచిచెడులు విచారించి ఆలోచన చేసి ఎవరైతే మంచి జరుగుతది గుర్తించి ఓటెయ్యాలని సూచించారు.నాయకుల గెలుపుకాదు ప్రజల గెలుపు కావాలని..అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. యువత కూడా ఆలోచించాలి భవిష్యత్తు మీది మీరు వేసే ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. సాగునీళ్ల లేక, కరెంటు లేక పంటలు పండక రేయంబవళ్లు కరెంటు మోటరు వేసేందుకు పడ్డ కష్టాలు మరిచపోతమా హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి, పాలకవీడుతో పాటు చివరి భూములకు సాగు నీళ్లందక కాల్వల తూముల వద్ద పడిగాపులు పడ్డ రోజులు ఎలా మరిచిపోతామని ఈకష్టాలు, నష్టాలు బాధలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కదా జరిగిని విషయం నిజం కాదా అని ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అని పోరాడితే వచ్చిన తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నర సంవత్సరాలలో 14సార్లు సాగర్ నీళ్ల విడుదల చేశామన్నారు. దేశంలో ఎక్కడలేనివిధంగా రాష్ట్రంలో వ్యవసాయానికి 24గంటలు కరెంటు ఇచ్చిన మాట వాస్తవం కాదా, ఇప్పుడేమో కాంగ్రెస్ వాళ్లు వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందంటున్నారు. ఇక్కడ పోటి చేసే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు ఇచ్చి డబ్బులు వృదా చేస్తున్నారని అంటున్నారు. ఇప్పటికే పదిమంది నాయకులు ఎవరికి వారు నేనే ముఖ్యమంత్రిని అంటు పోటిపడుతున్నారు. వీళ్లా అధికారంలోకి వస్తే ప్రజలకు న్యాయం చేసేదని దుయ్యబట్టారు. రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే కెసిఆర్ దానిని ఎవరు ఆపలేరని, రైతులకు వ్యవసాయానికి 24 కరెంటు ఇచ్చితీరుతామని తెలిపారు. తెలంగాణ రాక ముందు కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణకు ఒక్క పైసా కూడా ఇవ్వనని అంటే ఆ అసెంబ్లీలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఉండికూడా ఎదిరించిన కాంగ్రెస్ మగాడులేడని గుర్తుచేశారు. 1956లో కాంగ్రెస్‌పార్టీ చేసిన చిన్న పొరపాటుతో 58 ఏండ్ల పాటు తెలంగాణ ప్ర జలు ఏడ్వాల్సి వచ్చిందన్నారు. మళ్లి ఆరోజులు రావాలని తెలంగాణ ప్రజలు కోరుకోవటంలేదని, తెలంగాణలో ప్రతి సమస్యపై కొట్లాడింది బిఆర్ఎస్ నాయకులేనని ఆయన గుర్తుచేశారు. పల్లెలన్ని, రైతులంతా చల్లగుండాలని రైతుబంధు అమలుచేస్తే స్వామినాథ న్, యునెస్కో మెచ్చుకుంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం తిడుతున్నాడన్నారు. తెలంగాణలో 3కోట్ల టన్నుల ధాన్యం పండించి దేశంలో మన రా ష్ట్రాన్ని రెండవస్థానంలో నిలిపి రైతాంగం తన కల నెరవేర్చారని తెలిపారు.

**ధరణితో రైతులకు శ్రీరామరక్ష :**
ప్రభుత్వం చేతిలో ఉన్న అధికారాన్ని తొలగించి పారదర్శకంగా ధరణి తీసుకొచ్చామని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. ధరణితో రైతుల రికార్డులన్ని పధిలంగా ఉన్నాయని తెలిపారు. మీ పొలలకి సంబంధించి రైతు బొటనవేలు వేస్తే తప్ప సిఎంకి కూడా వీలుకాదన్నారు. ఈరోజు నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు పడుతున్నాయంటే ధరణి గొప్పతనమే అని చెప్పారు. ఈరోజు మండల కేంద్రాలలోనే రిజిస్ట్రేషన్‌లు ఎంత సులువుగా జరుగుతున్నాయో రైతులు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల ధరణిని తీసేస్తామంటున్నారు, రెతుబంధు, 24కరెంటుపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎన్నికలు వచ్చినవి కాబట్టి మళ్లి ఓటు అడుగేందుకు వస్తున్నారు. ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**ఆయకట్టుకు సాగునీటిని వదులుతాం :**
సాగర్‌లో సమృద్ధిగా నీరు లేనప్పటికి హుజుర్‌నగర్, కోదాడు, సాగర్ ఎమ్మెల్యేలు ఎడుమకాల్వకు సాగునీటిని విడుదల చేయాలని కోరితే ఇటివల పంటలకు నీటిని విడుదల చేసి కాపాడిన విషయాన్ని ఆయన గుర్తచేశారు. మళ్లి ఇప్పుడు మరో పదిరోజులు నీటిని విడుదల చేస్తే పంటలు బయటపడుతాయని రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి కోరగా ముఖ్యమంత్రి నాలుగురోజుల్లో సాగర్ నీటిని విడుదల చేస్తామని ఆయన హామి ఇచ్చారు.

**సైదిరెడ్డిని గెలిపించండి : సిఎం**
హుజుర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మీదని, హుజుర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రి కెసిఆర్ హామి ఇచ్చారు. రైతుబంధు వద్దనే ఉత్తమ్ కావాలా, రైతుబంధు ఇచ్చే సైదిరెడ్డి కావా లో మీరే తేల్చుకోవాలని కోరారు. యువకుడు, ఉత్సహావంతుడైన శానంపూడి సైదిరెడ్డిని గెలిపిస్తే ఈప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటమే కాకుండ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

**సభ సక్సెస్ :**
బిఆర్ఎస్ సభతో హుజుర్‌నగర్ పట్టణం గులాభి మయమైపోయింది. సిఎం సభకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యమంత్రి బహిరంగసభకు ప్రజలు భారీగా హాజరయ్యారు. జై కెసిఆర్, జై సైదన్న నినాదాలతో హోరెత్తిన సభ ప్రాంగణం. సభ విజయవంతం కావటంతో గులాభి శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. సభా ప్రాంగణంలోని అన్ని గ్యాలరీలు నిండటంతో ప్రజలు చాలామంది బయటనే నిలబడాల్సి వచ్చింది. అధికసంఖ్యలో ప్రజలు రావటంతో నాయకుల్లో కూడా సంతోషం నింపింది.





## సిఎం కెసిఆర్ సహకారంతో అభివృద్ధిలో హుజూర్‌నగర్



**హుజూర్‌నగర్‌టౌన్, గరిడేపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**
తెలంగాణ ఆదర్శ ముఖ్యమ ంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సహకారంతో నియోజకవర్గంలో రూ.4 వేలకోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసి ఉత్తమ నియోజకవర్గంగా రాష్ట్రంలో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న నియోజకవర్గం హుజూర్‌నగర్ అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో సిఎం ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ కృష్ణానదిలో నీళ్ల లేకున్నా హుజూర్‌నగర్ ఆయకట్టుకు 15 రోజులు నీరిచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌దన్నారు. మరో 5 రోజులు నీళ్ల విడుదల చేస్తే ఈ ప్రాంత రైతులను ఆదుకోవచ్చన్నారు. రూ.2 వేల కోట్లతో రైతు పక్షపాతి అయిన కెసిఆర్ అభివృద్ధి నిధులతో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 50 తండాలను గ్రామపంచాయితీలుగా మార్పు చేశామన్నారు. గిరిజనులకు బంజారా భవన్ నిర్మించడంతోపాటు మఠంపల్లి రైల్వే స్టేషన్‌కు సంత్ సేవాలాల్ పేరు పెటా ్టమన్నారు. నియోజకవర్గంలోని జాన్‌పాడ్ దర్గా, మేళ్లచెరువు శివాలయం, మఠంపల్లి లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలకు యాదాద్రి అభివృద్ధి మాదిరిగా మార్చేందుకు నిధులు ఇవ్వాలని సిఎం కెసిఆర్‌ను కోరారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

**సిఎం సభ హైలైట్స్ ః**
- సిఎం కెసిఆర్ హుజూర్‌నగర్‌లో మధ్యాహ్నం 2.50ని.లకు హెలికాప్టర్ దిగారు
- సిఎం కెసిఆర్ 2.57 ని.లకు సభా ప్రాంగణానికి చేరుకున్నారు
- సిఎం కెసిఆర్ ప్రజలకు అభివాదం చేస్తున్నపుడు ప్రజల నుంచి కేరింతలతో మంచి స్పందన ఇచ్చారు
- సిఎం కెసిఆర్ సభ సందర్భంగా మిట్టపల్లి సురేందర్, కళాకారుల బృందం పాటలు, నృత్యాలు ఉర్రూతలూగించాయి
- సిఎం కెసిఆర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని విమర్శించినప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టి మద్దతు తెలిపారు
- ధూం ..ధాం కళాకారుల పాటలకు ఎమ్మెల్యే సతీమణి రజిత సైదిరెడ్డి, మహిళ ప్రజా ప్రతినిధులు సభా వేదికపై నృత్యాలు చేశారు

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలిః జాయింట్ కలెక్టర్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:**
ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాస్ సూచించారు. మంగళవారం అనుముల మండలం పులిమామిడి ఐకేపీ సెంటర్, అదే విధంగా కనగల్ మండలం ఎస్.లింగోటం సెంటర్‌ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ రైతులు తాము పండించిన దొడ్డు రకం ఎఫ్ఏక్యూ ధాన్యాన్ని అరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని దీంతో ప్రభుత్వం అందించే మద్దతు ధర 2,203 రూపాయలు, గ్రేడ్-ఏ రకానికి అందించనున్నట్లు తెలిపారు. కేంద్ర నిర్వహాకులు కూడా రైతుల సమాచార్మాన్ని ఎప్పిటికప్పుడు ట్యాబ్‌లో ఎంటర్ చేయాలని సూచించారు. ధాన్యం దిగుమతి చేసుకున్న మిల్లర్లు ట్రక్ షీట్లను వెంటనే సెంటర్ వారికి అందజేయాలన్నారు. వారి వెంట డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు, డీపీఎం బేనర్జీ, ఏపీఎం కళావతి, సీసీలు నర్సింహాచారి, సైదయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**
రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్ధార్ వల్లబాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపర్చేందుకు తోడ్పాటును అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, ఉద్యోగులు పాల్గొన్నారు.








## నేరచరిత్ర కలిగిన వారిపై బైండోవర్ కేసులు
## -చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే రూ.1లక్ష జరిమానా, 6 నెలలు జైలుశిక్ష
## -దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా దుమ్ముగూడెం పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా గత ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వ్యక్తులు బెల్ట్ షాపుల నిర్వహకులను బైండోవర్ కేసులు నమోదు చేసి దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు హాజరు పరిచారు. లక్ష రూపాయలను బైండోవర్ చేశారు. బైండోవర్ చేసిన వ్యక్తులు మరలా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, వారికి పొందుపరిచిన షరతులను మితిమీరిన లక్ష రూపాయలు జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుందని, దుమ్ముగూడెం పోలీసులు వారిని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మతోన్మాద బీజేపీని, నిరంకుశ పాలన కాగించే బీఆర్ఎస్‌ను ఓడించాలి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీను నిరంకుశ నిర్బంద పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకుడు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని గంగారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ .. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమయ్యారని, రైతులకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం పంటలకు ఖర్చు అయిన గిట్టుబాటు ధర నిర్ణయించలేదని పాత రైతుల అప్పులు రద్దు చేయలేదని ఆయన విమర్శించారు. ఏజెన్సీలో ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కెచ్చెల కల్పన, వీరభద్రం, సాయన్న, శంకర్, అర్జున్, వీరన్న, కొమురం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం లో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారిని నూతన పట్టువస్త్రములతో ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ, పండితుల వేదమంత్రోచ్చరణాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబాలదుర్గాదేవి ఆలయంలో అలరించిన హనుమాన్‌చాలీసా పారాయణం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలంలోని శ్రీబాలదుర్గాదేవీ, మానసాదేవి ఆలయంలో మంగళవారం జరిగిన హనుమాన్ చాలీసా పారాయణం భక్తులను అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ తిరుపతి వారి ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా స్వరరాగసుధ భజన మండలి వారిచే జరిగిన హనుమాన్ చాలీసా పారాయణం ధార్మిక ఉపన్యాసం భక్తులను అలరించాయి. టీటీడీ హిందూ ధర్మపరిషత్ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి ధార్మిక ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భజన బృంద సభ్యులు కొల్లు సునీత, అరుణ, సుశీల, మణి, రామలక్ష్మి, ఆలయ అర్చకుడు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూర్ పట్ల హర్షం



సారపాక ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా సారపాకలో బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ ఐటీసీ టిఎన్టియుసి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, కాకర్ల సత్యనారాయణ, నెట్టెం భాస్కరావు, గల్లా నాగభూషయ్య, కర్రీ రాజేంద్రప్రసాద్, అంజి, గురవయ్య, బత్తుల నాగేశ్వరరావు, సీహెచ్.వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, ఐటీసీ టీఎన్‌టీయుసీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి బెయిల్ రావడంపై హర్షం వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ గుమ్మూరు కాలనీ నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానిక టిడిపి నాయకులు నిమ్మల నరసింహారావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చితో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలలో నగదుస్వాధీనం చేసుకున్న పోలీసులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలంలోని కూనవరం రోడ్డు చెక్ పోస్ట్ వద్ద మంగళవారం భద్రాచలం సీఐ నాగరాజు రెడ్డి, సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి రూ.96వేలు, రూ,54వేలు నగదు వరుసగా ఎటువంటి పత్రాలు లేకుండా ఉండడం వల్ల స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## టెంట్ హౌస్ యజమానుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం టెంట్ హౌస్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో తంబళ్ల కృష్ణార్జునరావు అధ్యక్షతన జనరల్ బాడీ నిర్వహించారు. నూతన కమిటీ ఎన్నిక సంఘం అధ్యక్షులుగా తోట శేషు సాయి, వైస్ ప్రెసిడెంట్‌గా తంబళ్ల కృష్ణార్జునరావు, పి.యాదగిరి, కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, సహాయ



కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా గంగాధర్ వినాయక్, గౌరవ అధ్యక్షులుగా ఎస్‌కే.షఫీ, గౌరవ సలహాదారులుగా ద్రాక్షారం శ్రీనివాస్, ఖాదర్ తంబి, నూతన కమిటీ ఎన్నికల జరిగింది. సభ్యులు కే.దుర్గారావు, వాసు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు తోట శేషు సాయి మాట్లాడుతూ.. ప్రతినెల సభ్యుడు తన సభ్యత్వాన్ని తీసుకొని సంఘం అభివృద్ధికి తోడుండాలని అన్నారు. ప్రతి సభ్యుడికి కుక్కర్లు బహుమతిగా ఇవ్వడం జరిగింది.

## 145 కిలోమీటర్లు పాదయాత్ర చేసి భద్రాద్రి చేరుకున్న సాయిమాలధారులు



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

సుమారు 200 మంది సాయిబాబా మాలధారులు కర్రిగూడెం నుంచి సుమారు 145 కిలోమీటర్ల పాదయాత్ర చేసుకుంటూ మంగళవారం భద్రాద్రి చేరుకున్నారు. వీరికి సాయి కుటుంబం భద్రాచలం వారి ఆధ్వర్యంలో కరకట్ట దగ్గర స్వాగతం పలికారు. అక్కడి నుంచి రామనామం జపిస్తూ గిరిప్రదక్షిణ అనంతరం ఆలయ ఈవో, ఏఈఓ సహకారంతో రామాలయ చిత్రకూట మండపం నందు కూర్చోబెట్టి అర్చకస్వాములు ద్వారా రామాయణ విశిష్టతను రామనామం జపిస్తే వచ్చేటువంటి లాభాన్ని వివరించారు. తదనంతరం వారి గర్భాలయ దర్శనం చేపించి అక్కడి నుంచి పాదయాత్రగా భద్రాచలం హరిహర అయ్యప్ప క్షేత్రానికి చేరుకొని అక్కడ పరిమి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని స్వీకరించారు. మరల రామాలయం వద్దకు చేరుకొని మధ్యాహ్నం 12 గంటల నుంచి వచ్చిన స్వాములందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారిని తిరిగి వారి స్వగ్రామాలకు పంపించడం జరిగింది. పాదయాత్రగా వచ్చిన స్వాములందరికీ చక్కటి ఏర్పాటు చేసినందుకు కంద్రిగుడం సాయిబాబా వారి ఆలయ వ్యవస్థాపకులు ఆంజనేయులు, సాయి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చెన్నపురంలో హెల్త్ క్యాంప్

చర్ల ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సత్యనారాయణపురం పరిధిల గల చెన్నాపురంలో హెల్త్ క్యాంపు నిర్వహించి జ్వర పీడితుల నుండి రక్త పరీక్షలు చేసి వారికి మందులు ఇవ్వడం జరిగింది. గృహ సందర్శన చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**మోతె, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొడబండ్ల గూడెంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని, దళితున్ని సీఎం చేస్తానని మాట ఇచ్చిన కేసీఆర్ మరిచి ఇప్పుడు బీసీ మాట ఎత్తుతున్నాడని, రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పథకాలను నవంబర్ 3 వరకు పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచించామని, కేసీఆర్ కాంగ్రెస్ నాయకులు పథకాలు అమలు చేయకుండా ఎన్నికల కమిషన్‌కి పిర్యాదు చేశారని అనడం విడ్డూరం అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అవమానాలకు గురయ్యారని, రాబోయే ఎన్నికలోల్ల కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో నియోజకవర్గంలో, రాష్ట్రంలో గెలిపించ బోతున్నారని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ నెల రోజుల కాలంలో ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రబుత్వం ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రరావు సమక్షంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌పార్టీలో భారీ సంఖ్యలో కార్యకర్తలు చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశా, జెడ్‌పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సీనియర్ నాయకులు నూకల మధుసుదన్‌రెడ్డి, ముప్పాని శ్రీకాంత్‌రెడ్డి, మైనంపాటి గురువారెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారానిపుల్లారెడ్డి, మైబు జానీ, ప్రసాద్‌రావు, అంకిరెడ్డి శ్రీనివాస్, ఏఐసీయుడబ్ల్యు, జిల్లా చైర్మన్ దోసపాటి చిరంజీవి, మహిళా మండల అధ్యక్షురాలు తుండు నాగేంద్ర, సతీష్‌బాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామాచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, ఎన్‌ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గుండాల నవీన్, సర్పంచులు మామిడి అనిత వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి ఎల్లయ్య, కొర్ర తిరుపతినాయక్, వెంకటేశ్వర్లు, మెట్టు అలివేలు నారాయణరెడ్డి, నాగు నాయక్, ఎంపీటీసీలు బానోత్ లలిత బాస్కర్‌నాయక్, పున్నమ్మ, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేస్, మామిడి వెంకటేశ్వర్లు, బొడ్డు నర్సయ్య, కారింగుల కనకయ్య, బొడ్డు పాలయ్య, వీరారెడ్డి, వివిధ గ్రామాల గ్రామశాఖ అద్యక్షులు, నందిగామ కృష్ణారెడ్డి, వట్టికుట్టి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ తండు సంజీవగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలను తనిఖీ చేసిన సిడిపి బృందం



*బోనకల్, నవంబర్ 21, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి, కలకోట, ఆళ్లపాడు ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సిడిపి (కంటిన్యూస్ ప్రొపెషనల్ డెవలప్‌మెంట్) బృందం సందర్శించింది. పాఠశాలలో అమలవుతున్న తొలిమెట్టుకు సంబంధించి సమగ్ర అంశాలను పరిశీలించారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయులు బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రకాల రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎల్‌ఎఫ్‌ఎన్ నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ పాఠశాలలో వృత్తి నైపుణ్య అభివృద్ధి నిరంతం మెరుగు పరుచుకునే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కనీస సామర్థ్యాల సాధనే తొలిమెట్టు లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయులు పనితీరు బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, శ్రావణ్ కుమార్, సునంద పాల్గొన్నారు.

## సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**

తెలంగాణ శాసన సభకు జరుగనున్న సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్లగొండ ఆర్‌డిఓ కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గ రిటరి ్నంగ్ అధికారి కార్యాలయం సందర్శించారు. నవంబర్ 3 నుండి నామినేషన్‌ల స్వీకరణకు సంబందించి రిటర్నింగ్ అధికారికి సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అకౌంటింగ్ టీం, వివిటి, సివిజిల్, హెల్ప్‌డెస్ ్కలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి గదిలో సిసి కెమెరా ఏర్పాటు చేయాలని, నామినేషన్ సమయం రికార్డు చేయాలని అన్నారు. నామినేషన్ సందర్భంగా 100మీల పరిధి మార్కింగ్ చేసి నామినేషన్ వేసేందుకు అభ్యర్థి, ప్రతి పాదకులు, వాహనాలను ఎన్నికల నిబంధనల మేరకు అనుమతించాలని అన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు రిటర్నింగ్ అధికారి రవి, తహాశీల్దార్ రవి, టూటౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు



## పది విద్యార్థుల అల్పాహారానికి చేయూత



*బోనకల్, నవంబర్ 21, ప్రభాతవార్త*

మండలంలోని ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకుగాను మంగళవారం కర్నాటి అనిల్ కుమార్ పదివేల నగదును వితరణగా అందజేశారు. సామాజిక సేవా కార్యకర్త మరీదు బకరయ్య విద్యార్థులకు అల్పాహారం అందించేందుకుగాను దాత అనిల్ కుమార్‌ను కలిశారు. స్పందించిన ఆయన నగదు సాయం చేయడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీలత, సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎస్‌ఎంసి చైర్మన్ బండి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో 40 ఏళ్ల చరిత్ర తిరగరాయనున్నాం

### కాంగ్రెస్ బలం బలగం ఉంది.. గెలుపు మనదే : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

కాంగ్రెస్‌కు బలం.. బలగం ఉన్నదని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తే భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకం కార్డును ప్రతి ఇంటికి చేర్చాలని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈ సారి రాష్ట్రంలో ఇటు భువనగిరిలో కాంగ్రెస్ గెలుపును ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. భువనగిరి నియోజవకర్గంలో ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీతో విసుగు చెంది కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఏనాడు కూడా ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎయిమ్స్ కోసం కాంగ్రెస్ ఉద్యమాలు చేపట్టిందని, ఉద్యమాల ఫలితమే ఎయిమ్స్ వచ్చిందన్నారు. నియోజవకర్గంలో ఎన్నో సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని, ఏనాడూ స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. మూసీ ప్రక్షళన, రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇచ్చిన హామీలు విస్మరించారన్నారు. ఎన్నికల కోసం దళిత బంధు, బిసి బందుల పేరిట పథకాలను తెచ్చారాన్నరు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఏనాడు ప్రజా సమస్యలపై మాట్లాడని పైళ్ల శేఖర్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని, రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వమని, ఆ రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకంలను గడప గడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్ ్టకి తగిన గుణపాఠం చెప్పి 40 ఏళ్ల చరిత్ర తిరగదాయనున్నట్లు తెలిపారు. మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాతడుతూ ప్రజల్లో చైతన్యం వచ్చిందనిన్నారు. ఇచ్చిన హామీలు విస్మరించిన బిఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజా ఊబిలో కొట్టుకపోక తప్పదన్నారు. కుంభం గెలుపు ఖాయమని, భారీ మెజార్ట కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, తంగెళ్లపల్లి రవికుమార్, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, సందిగారి బస్వయ్య, బాలక్రిష్ణ, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, పంజాల పెంటయ్య, దండెం ప్రభాకర్, రాము నాయక్, సతీష్ నాయక్, మందడి వెంకట్‌రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, స్వామి, రాజేశ్వర్, బసవయ్య, శిరీషరెడ్డి తదితరులున్నారు.





## ఎన్నికల నియామవళి పటిష్టంగా అమలుచేయాలి - ఎస్పీ

**గరిడేపల్లి,నేరేడుచర్ల అక్టోబర్ 31 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఎలాంటి నిర్లక్ష ్యం వహించవద్దని ఎన్నికల నియామవళిని పటిష్టంగా అమలుచేయాలని సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే పోలీసులను ఆదేశించారు. మంగళవారం ఆయన గరిడేపల్లి, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్లను సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతు ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు, ఎన్ఫోర్స్మెంట్ నిర్వహణ, ఆకస్మిక తనికీలు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, అక్రమ రవాణా,ప్రలోభాలు నిరోధం అనే అంశాలపై చర్చించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. గత ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. అనంతరం మండల భౌగోళిక మ్యాప్‌ను, మండల పరిధిలో నమోదవుతున్న నేరాల తీరుతెన్నులు కేసుల దర్యాప్తు, కేసులు చేదనను పరిశీలించా రు. అత్యాధునికమైన సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల వేళ గ్రామాల్లో అలజడులు జరగకుండా ఎన్నికల నియామవళిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల విధులపై సమీక్షంచి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట కోదాడు డిఎస్పీ ప్రకాశ్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాజేష్, గరిడేపల్లి ఎస్‌ఐ వెంకటరెడ్డి తదితరులున్నారు.




# చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు



**జూలూరుపాడు, నవంబర్ 21 – ప్రభాతవార్త:** మండలంలోని జూలూరుపాడు పంచాయతీకి చెందిన చిన్ననాటి స్నేహితుడు ఎస్‌కే బోలేమియాకు హార్ట్ సర్జరీ చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి స్నేహితుడికి ఆర్థిక సాయం కింద రూ.6 వేలు అందించారు. అదే విధంగా వెంగన్నపాలెం గ్రామ పంచాయతీకి చెందిన చిన్ననాటి స్నేహితుడు మోటపోతుల కృష్ణకి కిడ్నీ వ్యాధికి సంబంధించిన ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారికి ఆర్థిక సాయం కింద రూ.2 వేలు ఆర్థిక సాయం చేశారు. స్నేహితులు గుగులోత్ ప్రవీణ్‌కుమార్, కొల్లిపాక నరేష్, నిట్ట శ్రీను, కాసమల్ల సురేందర్, మాదుగుల నాగరాజు, గోవర్ధన్, రజిని బాబు, బాబురావు, బచ్చల కిషోర్, ఎస్‌కే సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలన వద్దు... ఇందిరమ్మ పాలన ముద్దు

**కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే మెగా డీఎస్సీతో ఉద్యోగాలు కల్పిస్తాం**



**చుంచుపల్లి, నవంబర్ 21 – ప్రభాతవార్త:** దొరల పాలన వద్దు... ఇందిరమ్మ పాలన ముద్దు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న పొంగులేటి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, సింగరేణిలో బ్యాక్‌లాగ్ పుటస్టులు భర్తీ చేస్తామని, గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు పేపర్ లీక్ కాకుండా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, భూక్యా దళ్‌సింగ్, దయానంద్, శంకర్ నాయక్, పురుషోత్తం, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా కార్తీక దీపోత్సవం

**మేళ్లచెరువు నవంబర్ 21 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, పంచామృతాభిషేకములు, గుడిసేవలు, విశేష కార్తీక పూజలు కన్నులపండువగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దే వాలయాల్లో అకాశ దీపోత్స వం, కార్తీక దీపారాధనలు, కారీ _క ప్రత్యేక అభిషేకములు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ్ల శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిర్దణ్‌శర్మ, సురేంద్రశర్మ, సాధు సుధాకరశర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యూత్ ఆదర్శమే ఆ కుటుంబాల్లో సంతోషం



**చంద్రుగొండ, నవంబర్ 21 – ప్రభాతవార్త:** యూత్ ఆదర్శం కొన్ని కుటుంబాల్లో వెలుగును నింపుతున్నాయి. ఆ యూత్ ఆదర్శం మండలం ప్రజలను సైతం ఆలోచింపజేసే విధంగా చేశాయి... దేవుడు మనుషుల రూపంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాడు అనేదానికి నిదర్శనమే గానుగపాడు యూత్ వేదిక అయిందని చంద్రుగొండ మండలం గానుగపాడు యూత్... ఆ గ్రామంలో ఏ విషయం అయినా గ్రామ ప్రజలందరికీ తెలిసే విధంగా వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి ఆ గ్రూపుల్లో ఆ గ్రామంలో యూత్ నంబర్లతో పాటు గ్రామాల్లో వ్యాపార వేత్తలు రాజకీయ నాయకులు రైతులు గ్రామంలో కొందరు పెద్దల ఫోన్ నంబర్లను యాడ్ చేసి గ్రామంలో ఉన్న దేవాలయాల్లో జరిగే పూజా కార్యక్రమాలతో పాటు గ్రామంలో సమస్యలు అభివృద్ధిపై చర్చ వేదిక నిర్వహించుకునేందుకు కుల మతాలకు అతీతంగా ఆ వాట్సాప్ గ్రూపును ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న ఫోన్ టెక్నాలజీ ప్రజలకు కావాల్సిన రీతిలో ఉపయోగించుకుంటున్నారు. గానుగపాడు గ్రామ ప్రజలు మాత్రం గ్రామంలో పూజా కార్యక్రమాలతో పాటు గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలను వారి ఆర్థిక పరిస్థితులను పర్యవేక్షిస్తూనత సేవా దృక్పథంతో గత ఏడాది కాలం నుంచి ఈ చక్కటి ఆలోచన చేశారు. మన గ్రామంలో ఎవరైనా సరే ఆపదలో ఉన్నారని తెలిస్తే ఎవరికీ వారు తోచినంత సాయం చేయాల్సిందిగా తీర్మానించుకొని దాన్ని అమలుపర్చే విధంగా యూత్ అడుగులు వేశారు. ముందుగా గ్రామంలో ఉన్న దేవాలయాల్లో జరుగుతున్న పూజా కార్యక్రమాలు కావాల్సి న అవసరాలను డబ్బులను విరాళాల రూపంలో ఇవ్వాల్సిందిగా ఆ గ్రూపుల్లో తమవంతుగా విరాళాలు అందించాల్సిందిగా ఫోన్స్ ద్వారా నగదు ద్వారా విరాళాలు ఇస్తూనత మేము సైతం అంటూ గ్రామంలో రైతులు వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు విధిగా విరాళాలు అందిస్తున్నారు. అదే తరహాలో గ్రామంలోని రోడ్డు ప్రమాదాలకు గురై కొన ఊపిరితో ఉండి వైద్యం చేయించుకోలేని దయనీయ స్థితిలో ఉన్న వారికి విరాళాలు సేకరించి పలువురి యువతకుల ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయి. గత ఏడాదిలో అదే గ్రామానికి చెందిన బరగడి మధు అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఖమ్మంలో చికిత్స పొందుతున్న క్రమంలో నిరుపేద కుటుంబమైన మధు ప్రాణాలు కాపాడేందుకు తమవంతు సాయంగా వాట్సాప్ గ్రూపులో చికిత్స పొందుతున్న యువకుడు ఫోటోలను పోస్టు చేయడంతో ఒక్క రోజులోనే 50 వేల రూపాయలు పైగా విరాళాలు సేకరించి మధు కుటుంబ సభ్యులకు అందించి మధ్ధు ప్రాణాలు కాపాడటంతో ఆ కుటుంబంలో వెలుగును నింపిన యూత్‌ను విరాళాలు ఇచ్చిన ప్రతీ ఒక్కరు వారి కుటుంబం రుణపడి ఉంటుందని తెలపడం జరిగింది. అదే తరహాలో గత నాలుగు రోజులు క్రితం చెవుల నరేష్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో వెళ్లిన నరేష్‌కు వైద్యం అందించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసిన యూత్ నరేష్‌కు వైద్యం అందించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసిన యూత్ నరేషన ఫోటోస్ గ్రూపులో పోస్టు చేయడంతో గ్రూపులో ఉన్న సభ్యులందరూ తమవంతుగా రూ.50 నుంచి రూ.2 వేలకు పైగా విరాళాలు అందజేశారు. వారితో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో నుంచి దాతలు ఫోన్‌పే ద్వారా విరాళాలు అందించడం జరిగింది. ఇప్పటికే 60 నుంచి 65 వేలకు పైగా విరాళాలు సేకరించి నరేష్ వైద్య ఖర్చులు గాను కుటుంబ సభ్యులకు అందనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఇదే తరహాలో మండలంలో ప్రతీ గ్రామంలో పేద కుటుంబాల్లో అనుకొని ప్రమాదం జరిగినప్పుడు తమవంతుగా అందరూ విరాళాలు సేకరించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం ఆ కుటుంబంలో వెలుగు నింపిన వాళ్లమవుతామంటూ పలువురు చెప్పుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో విరాళాలు అందిస్తున్న పోస్టు చూసిన నెటిజన్లందరకూ గానుగపాడు యూత్‌ను ఆదర్శంగా తీసుకుంటే ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగును నింపిన వాళ్లమవుతామంటూ కామెంట్ ఇస్తున్నారు. ప్రమాదం బారిన పడిన పేద కుటుంబాలను ఇదే సేవ అందే విధంగా కలిసి సహాయం చేద్దాం...

# ఆరు గ్యారెంటీలతో సకల జన సంక్షేమం

**దొరలను గద్దె దింపాల్సిందే**


**నిస్వార్థ పరుడు కూనంనేనిని గెలిపించండి**

**సీపీఐ గెలుపే లక్ష్యంగా పనిచేయండి**

**పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో సీపీఐ, కాంగ్రెస్ భారీ రోడ్‌షో.. పోటెత్తిన జనం**

**హాజరైన పొంగులేటి, తుమ్మల, కూనంనేని**

**కొత్తగూడెం, నవంబర్ 21 – ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని సకల జనులకు సంక్షేమ ఫలాలు అందనున్నాయని కాంగ్రెస్, సీపీఐ నాయకులు తెలిపారు. రైతుకు గిట్టుబాటు, మహిళలకు సంక్షేమం, యువతకు ఉపాధి కాంగ్రెస్ మిత్ర పక్షాల గెలుపుతోనే సాధ్యమవుతుందని వారుర తెలిపారు. కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూనత కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూనంనేని సాంబశివరావులు మంగళవారం పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు భారీగా జనం తరలి వచ్చారు. ప్రధాన కూడళ్ల జనసంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రధానమైన ఆరు హామీలను నెరవేరుస్తామని అన్నారు. ప్రతీ మహిళ ఖాతాలో ప్రతీ నెల రూ.2500 జమ చేస్తామని, ప్రతీ మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.500కే గ్యాస్‌సిలిండర్ అందిసానతమన్నారు. రైతు భరోసా పేరుతో రూ.15 వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు కౌలు రైతులకు రూ.12 వేలు అందిస్తామని అన్నారు. ధాన్యం గిట్టుబాటు ధరకు రూ.500 అధనంగా కలిపి ఇస్తామని పొంగులేటి చెప్పారు. కాంగ్రెస్, సీపీఐ ఇప్పుడు వేరు కాదని, సాంబశివరావు, తుమ్మల, నేను ముగ్గురం ఒక్కటేనని పార్టీ నిర్ణయాలు గెలుపు కోసం మూడు చోట్ల పోటీ చేస్తున్నామని అన్నారు. తుమ్మల మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. సీతారామా ప్రాజెక్టుతో ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం కానుందని, సీతారామా పూర్తి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. 118 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ పార్టీ ఓట్లు వేస్తుందని, ఇక్కడ కూడా కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసే చేతి గుర్తుకు వేసినట్లేనని అన్నారు. సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నిస్వార్థ పరుడని, నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి అన్నారు. అధికార పక్షానికి ఓటేస్తే అది దొరల గడికి చేరుతుందని, కంకికొడవలికి ఓటేస్తే అది హస్తం గురుసతకు పడినట్లేనని అన్నారు. అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ఈ ప్రాంతాభివృద్ధికి తాను ఎల్లప్పుడు కృషి చేశానని, కాంగ్రెస్, సీపీఐ గెలుపు ఈ రాష్ట్రంలో గొప్ప మలుపునకు కారణం అవుతుందని, ప్రతీ ఇంటికి సంక్షేమం చేరుతుందన్నారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించి తద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వచేనవలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ, టీజేఎస్ నాయకులు పాల్గొన్నారు.





# చదువుతోపాటు వ్యవసాయ ప్రాముఖ్యత తెలియాలి

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త**

విద్యా ర్థులకు చదువుతోపాటు వ్యవసాయ ప్రాముఖ్యత కూడా తెలియజేయాలని పెరల్ ఇన్‌ఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్, డైరెక్టర్ నళిని అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన పెంచేందుకు కూరగాయల విత్తనాలను నాటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని, రైతే రాజు అంటూ రైతు యొక్క గొప్పతనాని ్న విద్యార్థులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి



**కోదాడ రూరల్ ప్రభాతవార్త :** బీఆర్ఎస్ సర్కర్ హయంలోనే సబ్బండ కులాల అభివృద్ధి సంక్షేమం జరిగిందని కోదాడ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక గుడుగుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకు చెప్పిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. కారు గుర్తుకు వేసిన ఓటు కోదాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రామలను తీసుకువచ్చింది అని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవదని అన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని వారు ఉండకూడదు అనేది సీఎం కేసీఆర్ లక్ష్యం అని, కోదాడ నియోజకవర్గంలో కూడా ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేదే నా శపథం అన్నారు. గత మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్న ఎమ్మెల్యే పనిచేసే ప్రభుత్వానికి సబ్బండ వర్గాలు అండగా నిలబడాలని కోరారు. మరోసారి శాసనసభ్యుబడిగా ఆశీర్వదించండి, సేవకుడిగా పనిచేస్తా అన్నారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి అందిస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవొద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇస్తున్న ఆసరా పెన్షన్ రెండువందల మాత్రమే అన్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పెన్షన్ 5వేలు కాబోతుందన్నారు. గ్యాస్ సిలిండర్ ధర కేవలం రూ.400కే ఇస్తామని, మిగతా భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. వడ్డెర కుల అభివృద్ధికి సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వడ్డెర కులానికి చెందినవారు. టిడిపి నాయకులు చింతల కొండల్, చల్లా వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తుల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ మైనార్టీ నాయకులు నయీమ్, కౌన్సిలర్‌లు ఒంటి పులి రమా శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, కుల సంఘ పెద్దలు చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య, అలకుంట్ల నరసింహ, రాపాణి శ్రీను, వేముల వెంకన్న, తురక పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి ముస్తాబైన సీతారామచంద్రస్వామి ఆలయం

## మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు హోమాలు

## విద్యుత్ దీపాలతో అలంకరించిన దేవాలయం

**పెన్‌పహాడ్, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచారం గ్రామంలో ఆలేరు దాతలు అందించిన కోటి రూపాయలు సహాయంతో నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రారంభానికి ముస్తాబయింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నుండి ఈ నెల 23 వరకు జరగనున్న విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో బాగంగా ఇరువంటి వెంకటరమణ పురోహితుల బృందం హోమాలు ప్రారంభించారు. కాగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ కీర్తి ద్వజ ఆదిత్య నవగ్రహా గణపతి సుబ్రహ్మణ్య రాదా సమేత శ్రీకృష్ణ ముత్యాలమ్మ పోతురాజు విగ్రహాల ఊరేగింపును పుర వీదుల గుండా ఇంటింటికి బాజా భజంత్రీల నడుమ జలాభిషేకంతో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి వేళల్లో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ నెల 23న విగ్రహాల ప్రతిష్టాపన అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ దేవాలయ ప్రారంభ ఉత్సవాలకు గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది.





# కార్తీకమాసంలో నదీ స్నానం ఎంతో పుణ్యం

**మఠంపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట పల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కార్తీకమాసంలో కృష్ణానదిలో స్నానమాచరిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని ప్రతీతి. గత కొన్ని సంవత్సరాలుగా పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణం చేసిన అనంతరం మట్టపల్లి దేవాలయం వద్ద కృష్ణానదిలో భక్తులు స్నానం ఆచరించేందుకు అవకాశం పోయింది.దేవాలయ పాలకవర్గం వారు కృష్ణానదిలో మోటార్లు ఏర్పాటు చేసి నల్లాల వద్ద భక్తులు స్నానమాచరించే విధంగా ఏరా ్పటు చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు పవిత్ర కృష్ణానదిలో స్నానం ఆచరించ లేక పోయామని కొంత అసంతృప్తి ఉండేది.ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్ ్ట వద్ద నీటి నిల్వ తగ్గిపోవడంతో ఆలయం వద్ద ప్రహ్లాదఘాట్, మార్కండేయ ఘాట్‌ల మునక నుండి బయటకు వచా ్చయి.గత ఐదు సంవత్సరాలుగా పులిచింతల ప్రాజెక్ట్ వద్ద 44 టిఎంసిల నీటిని నిల్వ ఉంచడంతో దేవాలయం వద్ద ఘాట్లు మునిగిపోయి భక్తులు స్నానం ఆచరించేందుకు వీలుగాకుండా ఉండేది. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ తగ్గడంతో ప్రహ్లాదఘాట్, మార్కండేయఘాట్‌ల వద్ద భక్తులు కృష్ణానదిలో స్నానం ఆచరించేందుకు ఆలయపాలకవర్గం వారు ఘాట్ల వద్ద ఎటువంటి అపరిశుభ్రత లేకుండా పారిశుద్ధ్య పనులు,మెట్లను శుభ్రపరచడం, డ్రస్సింగ్ రూంల ఏరా ్పటు చేశారు. కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతిరోజు మట్టపల్లి దేవాలయానికి విచ్చేస్తూ ఉంటారు.భక్తులు కృష్ణానదిలో స్నానం ఆచరించేందుకు ఏర్పాట్లు చేయడంతోసంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.





# దివ్యాంగులకు ఓటు వేసే సౌకర్యాలను పరిశీలించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్



**భువనగిరి ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమీషన్ 80 సంవత్సరములు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించిన దృష్ట్యా మంగళవారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్ ఆలేరు నియోజకవర్గం సంబంధించి కొలనుపాక ఎస్‌సి కాలనీలో, కొలనుపాక రోడ్ పోచమ్మ గుడి వద్ద హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ పరిశీలించారు.

# ఆగమాగం కావద్దు, మోసపోయి గోస పడొద్దు

## బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల



**మర్రిగూడ, 21నవంబర్, ప్రభాతవార్త:** ఆగమాగం కావద్దు, మోసపోయి గోస పడొద్దు పదే పదే పార్టీలు మారుతున్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి శూన్యమని మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణ పురం లచ్చమ్మగూడెం గ్రామంలో ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రాంతానికి ప్రాజెక్టులు పూర్తి చేస్తానని, పూర్తి స్థాయిలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కెసిఆర్ పాలనలో రాష్టం ,నియోజకవర్గంలోని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కె దక్కిందని అన్నారు. మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, కారుగుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ 2018 సంవత్సరంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి పనులు చేయలేదని,కనీసం శిలాఫలకాలు వేయలేదని విమర్శించారు.పదవులకోసం తాపత్రయ పడ్డాడేకాని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు.కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో కతమైందంటూ బిజెపిలో చేరడం,స్వప్రయోజనాలకోసం తిరిగి కాంగ్రెస్‌లో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి పోటీ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డిని నమ్మొద్దని అన్నారు. అహర్నిషలు నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి మరోమారు కెసిఆర్‌ను సిఎంగా చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మర్రిగూడ మండలంలో బిజెపి అభ్యర్థి చలమల పర్యటన

**మర్రిగూడ, 21నవంబర్, ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలంలో మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి పలు గ్రామాలలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం బట్టపల్లి గ్రామంనుండి ఆయన పర్యటన ప్రారంభమై తూర్పుతండా, కొండూరు పడమటి తండా, వెంకబెల్లితండా,చర్లగూడెం, నరసింహాపురం, తమ్మడపల్లిలో పర్యటించనున్నారు. కార్యక్రమానికి ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొనాలని, అధిక సంఖ్యలో ప్రజా సమీకరణ చేసి విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

# సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయి

**- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం : వనమా**

**- బీఆర్ఎస్ అభ్యర్థి వనమాకు ప్రజలు బ్రహ్మరథం**



**కొత్తగూడెం, నవంబర్ 21 – ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతీ ఇంటికో పథకమే తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్న అనిశెట్టిపల్లి, లాలుతండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీతండా, గట్టుమల్ల, మున్యాతండా, దూదియాతండా, పెద్దతండా, రేగళ్ల ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. సీఎంకేసీఆర్ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో ప్రతీ కుటుంబానికి ఒక పథకం అందే విధంగా రూపకల్పన చేసి అమలువరుస్తున్నార్నారని అన్నారు. ప్రజలు ఈ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని అన్నారు. ప్రతీ ఇంటికో పథకం ద్వారా ప్రజల్లో కేసీఆర్‌పై అపార నమ్మకం కలిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో తప్పనిసరిగా వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే తనలాంటి వాళ్లని ఆదరించాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చిపోయే వాళ్లని పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని నాలుగు దశాబ్దాలుగా ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఇప్పటి వరకు ఎవరికైనా అందని సంక్షేమ పథకాల విషయంలో తనవంతు కృషి చేసి అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, జెడఈప్ప వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**– అడుగడుగునా వనమాకు నీరాజనం**



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాలుతండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీతండా, గట్టుమల్ల, మున్యాతండా, దుదియా తండా, పెద్ద తండా, రేగళ్ల గ్రామాల్లో పర్యటించిన వనమా వెంకటేశ్వరరావుకు ప్రజలు, మహిళలు పెదనద ఎత్తున ఎదురేగి నిరాజనం పలికారు. యువకులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ సాదరంగా గ్రామాల్లోకి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ తరపున మరోసారి బరిలో నిలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును ఆప్యాయంగా పలకరిస్తు మహిళలు నువ్వే రావాలి... వనమా కావాలి... అంటూ నినాదాలు చేశారు. వనమా పర్యటన ఆద్యాంతం జన సందోహం మధ్య కొనసాగింది.

# సామాన్యులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతోనే మేలు

**-పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :** అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతోనే సామాన్యులకు మేలు జరుగుతుందని పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్ అని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. తొలుత ఆయన మండలంలోని కూనవరం, బొంబాయి కాలనీ ఏరియాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో గులాబి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ ఎంఎస్‌కె వాష్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్ డే



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలం బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో టీఎస్ఆర్‌జేసి పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ తాతారావు ఆధ్వర్యంలో ఐటిసి ఎమ్మెస్కే వాష్ ప్రోగ్రాం సహకారంతో వరల్డ్ టాయిలెట్ డే వేడుకలు జరుపుకోవడం జరిగింది. వాష్ ప్రోగ్రాం సిబ్బంది మాట్లాడుతూ.. అందరూ కచ్చితంగా మరుగుదొడ్లని వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. మరుగుదొడ్ల ఉపయోగాన్ని, వినియోగం గురించి వివరించారు. విద్యార్థినిలకు టాయిలెట్ డే సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం. ప్రిన్సిపాల్ తాతారావు మాట్లాడుతూ.. టాయిలెట్ డే కార్యక్రామన్ని మా క్యాంపస్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, విద్యార్థినీలు అందరూ వాస్ ప్రోగ్రాం వారు చెప్పినటువంటి విషయాల ను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తాతారావు, ఉపాధ్యాయులు, ఎమ్మెస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుచిత్ర, వాష్ ప్రోగ్రాం పిఓ విజయ్, వాష్ ప్రోగ్రామ్ సిబ్బంది సునీల్, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ముత్యాల రావు, ప్రమోద్, ప్రసాదు, జంపరాజు, అపర్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**-పినపాక జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని పినపాక జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నిర్వహణకు సంబంధించిన నియమాలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు సహకరించాలని, ఎన్నికల్లో చేసే ప్రతి ఖర్చు అభ్యర్థులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్వో రాఘవరెడ్డి, అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు వినయ్‌కుమార్ ఎంపిక



**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 21 – ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు పంజాబ్ రాష్ట్రం ఛండీ ఘర్‌లో జరగనున్న ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన వినయ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 20వ తేదీన హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో 97 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో పాల్గొని జాతీయ స్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి ప్రథమ స్థానంలో నిలిచి యూనివరిసటీ రాష్ట్ర జట్టులో స్థానం పొంది ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్, కాశీహుస్సేన్, ఆదినారాయణ, వెంకట ప్రసాద్, మొగిలి, రమేష్, నిహారిక, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# నియోజకవర్గంలో సీపీఐకి మరొక భారీ షాక్

**- బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్ బాబురావు**

**కొత్తగూడెం, నవంబర్ 21 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐకి మరోకసారి భారీ షాక్ తగిలినట్టైంది. నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలం మేజర్ పంచాయతీ అయిన బాబూక్యాంప్ పంచాయతీకి చెందిన సర్పంచ్ బాబురావు, 8 మంది వార్డుసభ్యులతో కలిసి పార్టీకి గుడ్‌బై చెప్పి కారెక్కేశారు. ఈ మేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన సాదరంగా ఆహ్వానించారు. మొన్న సీపీఐ కంచుకోటగా అయిన రుద్రంపూర్ పంచాయతీలో సర్పంచ్ గుమ్మడి సాగర్, వార్డు మెంబర్లు ఎంపీ సమక్షంలో చేరగా, తాజాగా బాబూక్యాంప్ సర్పంచ్, వార్డు సభ్యులు కూడా అదే బాట పట్టారు. దీంతో సీపీఐకి కంచుకోటగా ఉన్న పంచాయతీలను బీఆర్ఎస్ పార్టీ బద్దలు కొట్టినట్టైందని పలువురు చెప్పుకుంటున్నారు.

# ప్రతీ పేదవాడికి సీపీఐ అండ..

**- మీతో నా అనుబంధం 45 ఏండ్లు**
**- నియోజకవర్గ అభివృద్ధిలో నా పాత్ర గణనీయం**
**- ప్రచారంలో కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, నవంబర్ 21 - ప్రభాతవార్త:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సీపీఎం, టీజేఎస్, ప్రజాపంథ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు సుజాతనగర్ మండలంలోని అంజనాపురం, కొత్త అంజనరాపురం, పలు గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో మహిళలు, యువకులు వృద్ధులు నీరాజనాలు పట్టారు. ప్రచారంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సుజాతనగర్ మండల ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నేను సుపరిచితుడినని, పేదల బడుగుల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల ప్రజా సేమస్యలపై పోరాటాలు చేశామన్నారు. ప్రతీ గ్రామంలోని ప్రతీ గడప తనకు తెలుసునని అన్నారు. ఎవరో వసానతరు ఏదో చెపానతరు



మళ్లీ కానరారు కానీ నేను మీ వాడినని, ఈ ప్రాంత నివాసిని మీ కష్టసుఖాల్లో మీ అండగా ఉండే నాయకుడిని, గతంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృదినద కోసం చేసిందేమీ లేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో 2009 నుంచి 2014 వరకు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తీసుకొచ్చిన నిధుల నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు. నాటి అభివృదినద పనులను నేటి వరకు కొనసాగించే వాటిని మేమే తీసుకొచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రాంత ప్రజలతో నా



అనుబంధం 45 ఏళ్ల నుంచి కొనసాగుతుందని, నిరంతరం ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతూ, ఎన్నో సంక్షేమ పథకాలను, వారి చెంత చేర్చిన ఘనత ఈ ప్రాంత సీపీఐ పార్టీదేనని అన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల పక్షాన పనిచేసే పార్టీకి నాయకత్వం వహిస్తున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు., నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ప్రజాపంత నాయకులు పాల్గొన్నారు.

# ఐదు పంచాయతీలు కలిస్తేనే భద్రాచలం అభివృద్ధి

**-విడిపోయిన పంచాయతీలు తెలంగాణలో విలీనానికి కృషి**
**-మాజీ మంత్రి తుమ్మల**
**-రాముడినే మోసం చేసిన కేసీఆర్**
**-మాజీ ఎంపీ పొంగులేటి**
**-తుమ్మల, పొంగులేటి పర్యటనలో భారీగా పాల్గొన్న ప్రజలు**

**భద్రాచలం/దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం అభివృద్ధి చెందాలంటే భద్రాచలం నుండి విడిపోయిన ఐదు పంచాయతీలు తిరిగి భద్రాచలంలో కలిస్తేనే భద్రాచలం అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భద్రాచలం నుండి విడిపోయిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయడానికి కృషి చేస్తామని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు అన్నారు. భద్రాచలంలోని రాముడినే మోసం చేసిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, మాజీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే పొదెం వీరయ్య భద్రాచలం



నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలంలో మంగళ ˇవారం రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రం లో ఎక్కడ చూసినా కాం గ్రెస్ గాలి వీస్తుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ .. ఆనాడు బ్రిటిష్ కాలంలో దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై కాటన్ నిర్మించిన ఆనకట్ట బాంబులతో పేల్చిన చెక్కు చెదరదని, కానీ ఈనాడు కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మాత్రం సంవత్స రం తిరగకుండానే ఒరిగిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య నిజాయతీ పరుడని, బీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు ఎరచూపినా ఆయన లొంగలేదని, ఆనాడు భద్రాచలం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల తరువాత ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య నిజాయతీగా పనిచేస్తున్న ఎమ్మెల్యే అని ఇటువంటి అభ్యర్థి భద్రాచలం నియోజకవర్గానికి ఎంతో అవసరం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాచలంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అవుదామని కలలు కంటున్నారని, అవి పగటి కలలుగానే మిగిలిపోతాయని ఆయన ఎద్దేవా చేశారు. భద్రాచలం దేవాలయం, భద్రాచలం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాద్రి రాముడి సాక్షిగా మోసం చేశారని పొంగులేటి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే జిల్లాలో భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. తుమ్మల, పొంగులేటి పర్యటన సందర్భంగా చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, బోగాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్కే అజీమ్, కుంచాల రాజారాం, కుంభంపాటి సురేష్, సీపీఐ నాయకులు రావులపల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో వసుధ సేవలు శ్లాఘనీయం

**-భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి**

**భద్రాచలం ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓ ఎల్.రమాదేవి అన్నారు. విద్యా, వైద్యం కోసం ఉమ్మడి జిల్లాలో తన వంతుగా వందలాది మందికి ఆర్థిక సహాకారం అందిస్తుండడం నిజంగా అభినందనీయమన్నారు. వరదలు, కరోనా లాంటి విపత్తుల సమయంలో సైతం బాధితులకు సహాయం అందించిన విషయంతనను ఎతగానో ఆకట్టుకుందని అన్నారు. భద్రాద్రి దేవస్థానంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.రాంబాబు కుమారుడు లోకేష్ ఇటీవల రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు దృష్టికి తేవడంతో ఆయన ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్



మంతెన వెంకట రామరాజుకు వివరించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన ఈ క్రమంలో లోకేష్‌కు వసుధ సంస్థ ద్వారా తమ వంతు సహాయం అందించాలని శ్రీనివాస్ రాజుకు సూచించారు. ఈ క్రమంలో దేవస్థానంలో ఈవో రమాదేవి చేతుల మీదుగా రూ.15వేలను వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వెగేశ్న శ్రీనివాస్‌రాజు, దేవస్థానం ఉద్యోగుల సంఘం నాయకుల చేతులమీదుగా శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. అడిగిన వెంటనే స్పదించిన మంతెన వెంకట రామరాజుకు లోకేష్ కుటుంబ సభ్యులు, దేవస్థానం ఈవో రమాదేవి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈఈ వి.రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.






# పినపాకకు అదనపు బ్యాలెట్ యూనిట్లు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :**

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో అభ్యర్థులు 18 మంది ఉండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లు అమర్చి పోలింగ్ నిర్వహించాల్సి ఉంది. దీంతో 305 అదనపు బ్యాలెట్ యూనిట్ల రావడంతో




మంగళవారం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ దగ్గరుండి పర్యవేక్షించారు. మణుగూరులోని జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో 305 బ్యాలెట్ యూనిట్లు భద్రపరిచారు. ఈ నెల 30న బ్యాలెట్ యూనిట్లు అమర్చి పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బూటకపు ఎన్నికలను బహిష్కరించండి

**-బీఆర్ఎస్ తన్ని తరమండి.. ప్రతిపక్ష పార్టీలను నిలదీయండి**
**-మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్**

**చర్ల, ప్రభాతవార్త :**

బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీని, బీజేపీకు మద్దతునిచ్చే బీఆర్ఎస్‌ను తన్ని తరమాలని, ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ మంగళవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్ వ్యవస్థలో జరుగుతున్న ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తూ మా



పార్టీ విధానాలను ప్రజలకు తెలిపారు. అందులో భాగంగా తెలంగాణలో బూటకపు ఎన్నికలు బహిష్కరించాలని, దేశానికి ప్రమాదకరంగా మారిన బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీని, బీజేపీకు మద్దతు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీను ఓడించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలను కూడా మావోయిస్టు పార్టీ బహిష్కరిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య విప్లవం జరిగినట్లుగా మన భారతదేశంలో జరగడం లేదని, కానీ బ్రిటిష్ వలస వాదం భారతదేశంలో బూర్జువా, ప్రజాస్వామ్యానికి విప్లవం అనేది జరగకుండానే ఇక్కడ అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థకు పార్లమెంట్‌కు ప్రజాస్వామ్యాన్ని అంటకట్టిందని అన్నారు. వాస్తవంగా ఇక్కడ పార్లమెంట్ ప్రజాస్వామ్య వాదులకు, భారతదేశ బడా భూస్వాములకు దళారీ పెట్టుబడిదారులకు మధ్య పరమవిద్రోహకంగా ఏర్పడింది. ఈ పార్లమెంట్ ప్రజాస్వామ్యం దేశ విదేశీ అభివృద్ధికి నిరోధకులు మన ప్రజలపై కొనసాగిస్తున్న అత్యంత దారుణమైన దోపిడి అణచివేతను కప్పిపుచ్చడానికి తెరలాగా ఉపయోగపడిందని, ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలను బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

## మీ కోసం మేమున్నాం టీం ఔదార్యం
### -క్షయ వ్యాధి గ్రస్తుడికి ఆర్థిక సహాయం



చర్ల ప్రభాతవార్త:
విజయకాలనీకి చెందిన 24 సంవత్సరాల గల అనాధ నాయిని అనిల్‌కు చిన్న వయసులోనే క్షయ వ్యాధి సోకడంతో సరైన వైద్యం అందక కిడ్నీలు చెడిపోయాయి. తోడుగా ఉన్న సోదరి దినసరి కూలీ కావడం వల్ల వైద్య ఖర్చులకు కష్టంగా ఉండడంతో మీకోసం మేమున్నాం టీం ముందుకొచ్చి పలువురి దాతల సహకారంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చర్లలోని మేమున్నాం కార్యాలయంలో రూ.17,500 కేసరి శ్రావణి, తోటపల్లి మాధవరావుల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు వితరణగా అందజేశారు. నాయిని అనిల్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని, వారి కుటుంబం ఆర్థికంగా నిలబడాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్, రంగు వెంకట్, ఎంఎస్ఎన్ చారి, మామిడి సతీష్, బీవీ ప్రతాప్, చింతలపూడి లక్ష్మీ, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి ఉంటే కలదు ఆనందం
### -ఘనంగా కార్తీకమాస వనబోజనాలు



చర్ల ప్రభాతవార్త:
చర్ల మండల కేంద్రంలోని మెయిన్ బజార్ సెంటర్ నివాసస్తులు పలువురు వ్యాపారులు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం చర్ల శివారులో వానపల్లి వారి మామిడితోటలో వనబోజనాలు చేసారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శేశెట్టి సాంబశివరావు, బొజ్జా తాతారావు, చింతా నాగబాబు, గోరెంట్ల వెంకన్నలు మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరూ కలిసి ఒక చోట భోజనాలు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ ఏడాది లాగే ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో భోజనాలు ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ఆటపాటలతో ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడ గడిపారు. ఈ కార్యక్రమంలో బందా కృష్ణ, నీలి అప్పలరాజు, శేశెట్టి రాజా, చిన్నారి రంగు, లక్ష్మీనారాయణ, బెంట్ హౌస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల గురించి గ్రామస్తులకు సూచనలు చేసిన ఎస్ఐ రాజ్‌కుమార్



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల గురించి బూర్గంపహాడ్ మండలంలోని ఉప్పుసాక గ్రామ ప్రజలకు మంగళవారం స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎక్కడైన అల్లరి మూకలవల్ల ఏమైన అసౌకర్యం కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, మా పోలీసు సిబ్బంది 24/7 అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలు



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :
మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీవేదగాయత్రీ మాత ఆలయం ప్రాంగణంలో మంగళవారం విశ్వహిందు పరిషత్, గీతధర్మ ప్రచార సేవా సమితి, లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెండ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత నాల్గవ అధ్యాయంపై కంఠస్థ పోటీలు నిర్వహించారు. మండలంలోని తొమ్మిది స్కూళ్ల నుండి 128 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 12 మందిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు సీహెచ్ నాగేశ్వరరావు, నెట్టం రాధాకృష్ణ, యడారి రామూర్తి, సత్యం, నెట్టం రమాదేవి, నాదేండ్ల ముత్యాలరావు, వి.నాగేశ్వరరావు, దయానిధి, డి.నాగేశ్వరరావు, వి.ప్రభాకర్, బేతంచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవేర్నెస్




మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :
మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీచైతన్య స్కూల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. రోడ్డుపై హెల్మెంట్ లేకుండా, సీటు బెల్టు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను నిలిపి పుష్పగుచ్చం అందజేసి హెల్మెంట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. మీ కుటుంబాలు మీ కోసం ఎదురు చూస్తాయని, మీ కుటుంబ మీపై ఆదారపడి ఉందని ట్రాఫిక్ అవేర్నెస్ కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 22,23 తేదీల్లో పీవోలకు శిక్షణ తరగతులు
### -పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలోని పోలింగ్ అధికారులకు ఈ నెల 22,23 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మంగళవారం తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం కేటాయింపు ప్రక్రియ(ర్యాండమైజేషన్)ను ఉదయం 11 గంటలకు అబ్జర్వర్ సమక్షంలో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ రాజకుమార్ అన్నారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రాత్రి సందర్శించి విద్యార్థులను దర్శించి ఆయన పలు సూచనలు చేశారు. చదువుతోపాటు ఆటల్లోపూ మంచి ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఖాళీ సమయంలో ఆటలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా దేహదారుఢ్యంతో పాటు క్రమశిక్షణ అలవాటువుతుందని ఆయన తెలిపారు. సెల్ఫోన్లను అతిగా వాడొద్దని తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఓటు వజ్రాయుధం లాంటిది
### స్వీప్ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం



పినపాక, నవంబర్ 21, ప్రభాతవార్త
భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ఓటుహక్కు వజ్రాయుధంలాంటిదని, ప్రతి ఒక్కరూ ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల శ్రీవిద్య రాధిక హైస్కూల్, మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పౌరులు బాధ్యతగా ఓటుహక్కు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కళాకారులు మాట్లాడుతూ ఓటుహక్కు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా స్వీప్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ఓటింగ్ శాతం పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు, ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకున్నపుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందన్నారు. ఓటర్లందరూ ఎటువంటి ప్రలోభాలకు తలవంచకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ స్వీప్ ఇన్‌ఛార్జి, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విజయ్ కృష్ణ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు, నిరోషా రెడ్డి, కళాజాత సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పనులు పరిశీలించిన ఎంపిఓ

పినపాక, నవంబర్ 21, ప్రభాతవార్త
పంచాయతీల్లో సిబ్బంది నిర్వహించుతున్న పనులను ఎంపిఓ వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల పరిధిలోని సీతంపేట, భూపాలపట్నం, ఇ.బయ్యారం, మల్లారం, సింగిరెడ్డిపల్లి, జానంపేట, దుగినేపల్లి, పాతరెడ్డిపాలెం, చేగర్శాల పంచాయతీలను పరిశీలించి పలు రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిరోజు ట్రాక్టర్‌తో తిరిగి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ షెడ్‌కు తరలించాలని సూచించారు. స్మశాన వాటికలలో అన్ని రకాల ఏర్పాట్లు చేసి వినియోగంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

అశ్వాపురం,నవంబర్21,ప్రభాతవార్త.



ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఐటీసీ ఎంఎస్‌కే వాష్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో మొండికుంట గ్రామప్రజలకు మరియు మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్ల వినియోగం పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వాష్ ప్రోగ్రామ్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించుకొని ఆరోగ్యంగా వుండాలని తెలిపారు.వరల్డ్ టాయ్‌లెట్ డే సెల్ఫీ పాయింట్ ఏర్పాటుచేసి స్కిట్స్ రూపంలో ప్రజలకు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వాష్ ప్రోగ్రామ్ సిబ్బంది సునీల్ వెంకటరావు ముత్యాలరావు ప్రమోద్ జంపరాజు సందీప్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల తెదేపా నాయకుల హర్షం



**కారేపల్లి, ప్రభాతవార్త:** తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సాధారణ బెయిల్ రావడం పట్ల సింగరేణి మండల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. మంగళవారం జిల్లా తెదేపా అధికార ప్రతినిధ మండపూడి శ్రీనివాసరావు ఈ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చంద్రబాబునాయుడిని అక్రమ కేసులు బనాయించి 50రోజులపాటు జైల్లో ఉంచారని చివరకు న్యాయమే గెలిచిందన్నారు. గతంలోనే చంద్రబాబు తరుపున న్యాయవాదులు సాధారణ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసిన తీర్పు రిజర్వులో పెట్టారన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం సాధారణ బెయిల్ మంజూరు కావడం చంద్రబాబు పట్ల సిఐడీ అధికారుల పనితీరుపై హైకోర్టు తప్పుబట్టడం చూస్తుంటే కావాలనే జగన్ ప్రభుత్వం సిఐడీ అధికారులపై ఒత్తిడి తెచ్చిందనే విషయం తేటతెల్లమైందని అన్నారు. ఇలాంటి కక్ష్య పూరిత చర్యలను న్యాయవ్యవస్థ ఎన్నటికీ ఉపేక్షించదనే విషయం చంద్రబాబు విషయంలో మరోసారి రుజువైందని పేర్కొన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తన జీవితాన్ని ప్రజలకోసమే అంకితం చేస్తున్న చంద్రబాబునాయుడిని ఇటువంటి అక్రమ కేసులు ఏమీ చేయలేవని తేల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ఓటు తూటాతో సరైన సమాధానం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చిన్ని శ్రీనివాసరావు, కంచి రమేశ్, దుగ్గినపూడి కొండలరావు, ఎండి యాకూబ్, కాసాని లక్ష్మినారాయణ, బొగ్గారపు ముఖర్జీ, గుగులతు సక్రు, బందే అలీ తదితరులు పాల్గొన్నారు.

# హరిహరక్షేత్రంలో అయ్యప్పలకు అన్నదానం ప్రారంభం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ హరిహరక్షేత్రం అయ్యస్వామి వారి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. మంగళవారం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే హరిప్రియ ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రారంభించారు. 41 రోజుల పాటు జరిగే ఈ మహాఅన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగాలని ఆమె పేర్కొన్నారు. ఎంతో కఠోరమైన అయ్యప్పస్వామి దీక్షను చేపట్టే అయ్యప్పలకు ఈ మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గొప్పవిషయమన్నారు. ఇల్లెందు నియోజకవర్గ ప్రజలపై అయ్యప్పస్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని అయ్యప్పల దీక్షలు నిర్విఘ్నంగా కొనసాగాలని పేర్కొన్నారు. ఇదిలా గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నదానం సందర్భంగా ఒక వైపు అయ్యప్పస్వాములు బిక్షచేస్తున్న సమయంలోనే కొంత మంది పార్టీనాయకులకు సివిల్స్ కు గుడిఆవరణలో వేరుగా బిక్షను ఏర్పాటు చేయడం ఏంటని పలువురు గురుస్వాములు ఆవేదన వ్యక్తం చేశారు. స్వాములు బయట బిక్షకోసం వేచిచూస్తుంటే మరోవైపు సివిల్‌స్వాములకు వడ్డింపు కార్యక్రమాన్ని చేపట్టడం ఏమిటని గుడి నియమనిబంధనలను పాటించకపోవడం సరికాదని ప్రశ్నిస్తున్నారు. మరల ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని స్వాముల మనోభావాలను దెబ్బతీకుండా గుడి ఆచారాలను పాటించాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ కృష్ణ, డైరెక్టర్లు పత్రె స్వర్ణలత, నాగరాజు, భారాస నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్, తెబొగకాసం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పత్రె శ్రీను, నాదేండ్ల శ్రీనివాస్‌రెడ్డి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలతోనే మురళినాయక్ గెలుపు

### -బిఆర్ఎస్ అవినీతిని అంతంచేద్దాం..

### కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి



**మహబూబాబాద్,నవంబర్21,ప్రభాతవార్త** కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలే మహబూబాద్ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్‌ను గెలిపిస్తాయని ఆయన సతీమణి ఉమామురళినాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో సిపిఐ నాయకులు అజయ్‌సారథితో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ చేయని అవినీతి అంటూ లేదని త్వరలో జరుగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని పక్కనున్న ఆకేరు వాగులో కలుపాలని ఆమె పిలుపునిచ్చారు. గడపగడపకు తిరిగి ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించి విస్తృతంగా ప్రచారం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రచారానికి ఎటువంటి పిలుపు లేకున్నా ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీకి అండగా ఉంటామని భరోసా కల్పించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక అయోమయంలో పడ్డారని కాంగ్రెస్ గెలుపు ఎప్పుడో ఖారారైందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు బోనస్‌గా రూ.500 కేటాయిస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.200యూనిట్ల ఉచిత విద్యత్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటి స్థలాన్ని కేటాయించి రూ.5లక్షలు అందజేస్తామన్నారు. ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం కింద రూ.4వేల పెన్షన్ అందజేస్తామన్నారు. రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా కల్పిస్తామన్నారు. అసెంబ్లి ఎన్నికలకు సమయం లేనందున ప్రతి నాయకుడు, కార్యకర్తలకు కాంగ్రెస్ ఆరుగ్యారెంటిలను ప్రచారం చేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చైతన్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, పోతురాజు, జిన్నారెడ్డిపద్మజవెంకటేశ్వర్లు, లకావత్ పద్మ, మాలోతు నరేష్, శ్రావణ్, చారి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కాట భాస్కర్

**మహబూబాబాద్,నవంబర్21,ప్రభాతవార్త** మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన కాట భాస్కర్‌ను డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా కాట భాస్కర్ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గతంలో విద్యార్ది దశ నుండి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నానని, రెండు దఫాలుగా పట్టణ అధ్యక్షునిగా, వార్డు కౌన్సిలర్‌గా, ప్రజాప్రతినిధిగా సేవలందించానని ఆయన గుర్తుచేశారు. నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్తానని, నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి మురళినాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సమయం లేనందున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించి ఆరు గ్యారెంటిలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.




## నియోజకవర్గంలో 53 వృద్దుల ఓట్లు పోల్

### -ఓటు వేయించేందుకు నియోజకవర్గంలో 5బృందాలు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** 2023 శాసన సభ ఎన్నికల్లో బాగంగా నియోజకవర్గం లోని వయోవృద్దుల ఓట్లను వేయించేందుకు ఎన్నికల అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా 5బృందాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. అందులో బాగంగా నియోజకవర్గంలో మొత్తం 143 వయోవృద్దుల ఓట్లు ఉండగా సిబ్బంది నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి జాగ్రత్తగా వయోవృద్దులతో ఓట్లను వేయించారు. మొత్తం 143 ఓట్లకు గాను 53 ఓట్లు పోల్ఐనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ వయోవృద్దుల పోలింగ్ విధానాన్ని టేకులపల్లి మండలంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ స్వయంగా పరిశీలించారు.

## కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం



**మహబూబాబాద్ రూరల్,నవంబర్21,ప్రభాతవార్త** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందని మహబూబాబాద్‌నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం శివారు తండాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధితో పాటు తెలంగాణ జనసమితి జిల్లా నాయకులు పిల్లి సుధాకర్‌లతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలన పెరిగిపోయిందని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను వెంటనే అమలు చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని వారిని తరిమికొట్టాల్సిన బాధ్యతపై ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, మాజీ సర్పంచ్ బయ్య గోవర్ధన్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకత్వం మద్ధతుపై త్వరలో ప్రకటిస్తాం



**మహబూబాబాద్, నవంబర్21,ప్రభాతవార్త** త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నాయకత్వం ఏ పార్టీకి మద్ధతు ఇవ్వాలో త్వరలో తెలియజేస్తామని మహబూబాబాద్ జిల్లా పార్లమెంటన అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు తెలిపారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని ఎపిలో అక్రమ అరెస్ట్ చేయడంతో తెలంగాణ ఎన్నికల్లో పోటి చేయలేదన్నారు. ఇట్టి విషయంపై ఈ నెల 24న సమావేశం ఏర్పాటు చేసి ఆ పార్టీకి మద్ధతు ఇవ్వాలో తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చందర్ వ్యాస్, పట్టణ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్లు, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక

నాంపల్లి,21నవంబర్,(ప్రభాతవార్త):



బిఎస్పీ పార్టీకి చెందిన ఎద్దుల పృధ్విరాజ్ ఆ పార్టీని వీడి మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండలంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏదుదొడ్ల రవీందర్‌రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, అడ్వకేట్ నక్క రవీందర్, ఏదుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్టెం వెంకట్‌రెడ్డి, వార్డు మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నాంపల్లి పట్టణ మాజి సర్పంచ్

నాంపల్లి,21నవంబర్,(ప్రభాతవార్త):



మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో నాంపల్లి పట్టణ మాజి సర్పంచ్ పెరుమాండ్ల శైలజ శ్యాంసుందర్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ కలను సాకారం చేసిన సోనియాగాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే, నిరుద్యోగ సమస్య, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

## మత్స్యశాఖ నగదు బదిలీని అమలు చేయాలి

నల్లగొండ అర్బన్, నవంబర్ 21 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో మత్స్యశాఖలో ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీని అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మత్స్యపారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మంగళవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 6ను అనుసరించి ఆయా సంఘాలలో దళిత-గిరిజనులకు సభ్యత్వాలు ఇవ్వాలని ఆయన తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో చిరుమర్తి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు షోను విజయవంతం చేయండి

మునగాల, (ప్రభాతవార్త :

కోదాడ నియోజకవర్గంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోగరు రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ నెల 22న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలో హాజరవుతున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. గత మూడు రోజులుగా మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి గ్రామగ్రామాన అపూర్వ స్పందన లభించిందని అన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కెటిఆర్ రోడ్‌షోను జయప్రదం చేయాలి

– బండ పురుషోత్తంరెడ్డి

మునుగోడు నవంబర్ 21 (ప్రభాతవార్త

నేడు ఉదయం 11 గంటలకు చౌటుప్పల్‌లో జరిగే ఐటి,మున్సిపల్ శాఖమంత్రి,బిఆర్ఎస్ వరి కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రోడ్‌షోను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి అనా న్నరు.మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ చౌటుప్పల్‌లో జరిగే కెటిఆర్ రోడ్ షోకు భారీగా ప్రజలు,పార్టీ ప్రజాప్రతిని ధులు,కార్యకర్తలు,నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## ప్రత్యేక బస్సులు ఏర్పాటు

నడిగూడెం, నవంబర్ 21 (ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా ప్రతి సోమవారం పంచారామాలు, కార్తీక పౌర్ణమీ సందర్భంగా అరుణాచలంగిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ డి.శ్రీహర్ష తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7382833498, 9573953143 మొబైల్ నెంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరికలు



నాంపల్లి,21నవంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పారీని వీడి పలువురు బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి సమక్షంలో మంగళవారం బిజెపి పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారిలో వడ్డేపల్లి మాజి సర్పంచ్ వట్టికోటి సుధాకర్ , చాపల యాదయ్య, గోపు సత్తయ్య, కొత్తగోళ్ల నరసింహ, వట్టికోటి యాదయ్య, కాటిక కోటేష్,తదితరులు ఉన్నారు.

## మూడవ సారి సీఎం కేసిఆర్

చరిత్ర సృష్టించడం ఖాయం

సీఎం కేసిఆర్ మైనార్టీలకు పెద్ద పీట

ఆత్మీయ సమ్మేళనంలో హోం మంత్రి మహమూద్ అలీ



భూపాలపల్లి, నవంబర్21, (ప్రభాతవార్త

సీఎం కేసిఆర్ ముస్లీం, మైనార్టీలు పెద్ద పీట వేసి నందున మూడవసారి ముచ్చటగా సీఎం కావటం ఖాయమని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ముస్లీం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల కోసం చేసింది ఏమి లేదని, ముస్లీంలు అంటే ఓల్డ్ సిటీ అనే ముద్ర వేసిన పార్టీలకు పక్కన పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం ముస్లీంలకు పెద్దపీట వేసి అనేక పథకాలను అమలు చేయటం జరిగిందని అన్నారు. ముస్లీంల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, షాదీముబారక్ వంటి అనేక పథకాలను అమలు చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది




## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్దనే పోలింగ్



అన్నపురెడ్డిపల్లి, నవంబరు 21, (ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా మంగళవారం 20 మంది దివ్యాంగ, వయోవృద్దులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారాఎన్నికల అధికారులు ఇంటి వద్దనే పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూట్ ఆఫీసర్ దుర్గారావు మాట్లాడుతూఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు, రిటర్నింగ్ అధికారి అశ్వారావుపేట, ఏఆర్ఓ అధికారుల సూచనల మేరకుమండలంలోని 80 సంవత్సరాలు దాటిన వయో వృద్దులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటుచేసి పోలింగ్ నిర్వహించటం జరిగిందని తెలియజేశారు. ఈ పోలింగ్ కార్యక్రమంలో సెక్టార్ అధికారి రాంభద్రయ్య,ప్రొసీడింగ్ అధికారి వెంకటేశ్వరరావు, మైక్రో అబ్జర్వర్ భాస్కరరావు, పోలీస్ కానిస్టేబుల్ సలీం పాషా, బిఎల్వోలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటివద్దే ఓటింగ్ ప్రక్రియ

### ఓటుహక్కు వినియోగించుకున్న 110 మంది



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 21 (ప్రభాతవార్త:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దివ్యాంగులు, 80 సంవత్సరాలు దాటిన వయో వృద్ధుల కోసం ఇంటివద్దే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటును ఎన్నికల కమీషన్ కల్పించింది. ఇందుకు గాను ఎన్నికల సిబ్బంది రెండు రోజులు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఎన్నికల సిబ్బంది దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గంలోని 174 మంది వద్దకు వెళ్ళగా తొలిరోజు 110 మందితో ఓటు వేయించారు. బుధవారం కూడా నియోజకవర్గంలో ఇంటివద్దనే ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న కావున దరఖాస్తు చేసుకున్న మిగతా వారు కూడా అందుబాటులో ఇంటివద్దనే ఉండి ఓటుహక్కును వినియోగించుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు తెలిపారు.



## సత్యసాయి బాబ జన్మదినోత్సవానికి ఏర్పాట్లు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 21 (ప్రభాతవార్త:

ఈనెల 23న భగవాన్ పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబు జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక కోనేటిబజార్‌లో గల సత్యసాయి మందిరంలో తెల్లవారుజామున ఓంకారము, సుప్రభాతం, నగర సంకీర్తన, జ్యోతిప్రజ్వలన, పతాకావిష్కరణ, అష్టోత్తర శతనామావళి, సత్యసాయి వ్రతములు, మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం దీపాలంకరణ, భజన, స్వామివారి ఊయల సేవ, మంగళ హారతి తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొనాలని సేవా సమితి కోరింది.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

....కేంద్ర నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

...బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి

చండూరు,21నవంబర్, (ప్రభాతవార్త):

ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బోడంగిపర్తి, శిర్దపల్లి, ఉడతలపల్లి, పడమటితాళ్లపల్లి , తాస్కారిగూడెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మును గోడు నియోజకవర్గం వెనుకబాటుకు కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పాలకులే కారణం అన్నారు. గ్రామాలకు సరైన రవాణా సౌకర్యాలు కూడా లేవని, నన్ను గెలిపిస్తే రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కుల వృత్తులకు ప్రోత్సాహం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం మునుగోడుపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. బిజెపిని గెలిపిస్తే 400లకే సిలిండర్,పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి



ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చలమల హామీఇచ్చారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని ,తాను పదవులకోసం రాలేదని ప్రజల బతుకులు మార్చడానికి వచ్చానని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి, వరికుప్పల గిరి, కట్కూరి రామలింగయ్య,బరిగల లింగస్వామి, ఆవుల అశోక్, మనోహర్, వంగూరి యాదయ్య,పాలకూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కూసుకుంట్ల గెలుపుకోసం కుటుంబ సభ్యుల ముమ్మర ప్రచారం

మర్రిగూడ,21నవంబర్,(ప్రభాతవార్త):

మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు స్రవంతి,కూతురు రమ్య ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి అరుణ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకంటే ప్రజలకోసం తన సమయాన్ని కేటాయించి వారి బాగోగులు చూస్తూ వారి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నారని , అలాంటి మంచి వ్యక్తిని మరోసారి నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించాలని , నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, తోటకూరి శంకర్, జెడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, కొనుగోటి



రామారావు,టౌన్ అధ్యక్షులు రాపోలు యాదగిరి, బచ్చు రామకృష్ణ, కొలు కులపల్లి యాదయ్య, కొండూరు మాజి సర్పంచ్ ఉడుగు అంజనమ్మ, పగ డాల రఘు, అరకోటి వెంకటేశ్వర్లు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లన్న గెలుపుకై ముమ్మర ప్రచారం

మునగాల, (ప్రభాతవార్త) :

బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని మునగాల మండల కేంద్రంలో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అభ్యర్థి గుర్తుతో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను చైతన్య పరచడం జరిగింది. బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, దానిని గుర్తు పెట్టుకోనైనా మరోమారు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. కోదాడలో బొల్లం మల్లయ్యయాదవ్‌ను ఓడించడానికి పలువురు నాయకులు చేస్తున్న కుట్రలకు బుద్ధి చెప్పాలంటే గెలిపించి చూపాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త, నాయకులపై, అభిమానులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉడుం కృష్ణ, ఎల్.పి.రామయ్య, బంగారు సత్యం, బత్తిని చంద్రం, వల్లోజు కుమార్, నర్సింహారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శోభమ్మకు నివాళులు అర్పించిన మనోజ్

నల్లగొండ అర్బన్, నవంబర్ 21 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన జనిగె శోభమ్మ అనా రోగ్యంతో అకాల మరణం చెందగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్, వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్‌తో కలిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కలిగించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ప్రచారంలో దుసుకుపోతున్న బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డి

భూపాలపల్లి, నవంబర్21, (ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఎన్నికల ప్రచారంలో దుసుకుపోతున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని చిట్యాల, రేగొండ, టేకుమట్ల, గణపురం, శాయంపేట, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి, భూపాలపల్లి మండలాలలో తనదైన శైలిలో బీజేపీ భరోసా యాత్ర పేరుతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, నరేంద్రమోడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సకల జనుల సౌభాగ్య తెలంగాణగా మార్చుతామని పేర్కొంటూ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నది. నియోజక వర్గంకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికంగా మహిళలు తోడు వస్తుండటంతో ప్రచారంను ముమ్మరం చేశారు. అదే విధంగా భూపాలపల్లి సింగరేణి కార్మిక వాడలతో పాటు గనులు, డిపార్ట్‌మెంట్‌లలో బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ఇతర కార్మిక నాయకులతో కలసి ప్రచారం నిర్వహిస్తుండటంతో పాటు కార్మిక వాడలలో నారీ బేరి కార్యక్రమంను నిర్వహించగా అత్యధికంగా మహిళలు హాజరై మహిళ ఎంఎల్ఎగా గెలిపిస్తామని భరోసా ఇవ్వటం జరుగుతున్నది. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గం నుండి కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించటంతో పాటు బీసీ సీఎంను చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పీఎం నరేంద్రమోదీ స్పష్టమైన హామీ ఇచ్చినందున ఆ వర్గంకు చెందిన ఓటర్లు బీజేపిని గెలిపించాలని కోరుతున్నారు.






# తెదేపా ఎవరికి మద్దతు ప్రకటించలేదు



కారేపల్లి, (ప్రభాతవార్త):

తెదేపా పార్టీ అధికారికంగా ఏ పార్టీకి మద్దతు ప్రకటించలేదని వైరా నియోజకవర్గంలో తెదేపా జెండాలు ఎవరూ పెట్టుకుని ప్రచారం నిర్వహించకూడదని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కారేపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయవద్దని రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్నికల్లో ఎవరికి మద్దతు ప్రకటించలేదని స్పష్టం చేశారు. పార్టీ జెండాను పెట్టుకుని ప్రచారం నిర్వహించడంను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎవరికి మద్దతు ప్రకటించేది ఎన్నికలకు ఐదు రోజుల ముందు ప్రకటిస్తారని ఆ నిర్ణయం మేరకు పనిచేస్తామన్నారు. వైరాలో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి అంటూ కరపత్రాలు, జెండాలను పెట్టుకుని ప్రచారం నిర్వహిస్తున్నారని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో అభ్యర్థి పర్యటనను సైతం అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు చిన్ని శ్రీనివాసరావు, కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, ఎండి యాకూబ్, కాసాని లక్ష్మీనారాయణ, బొగ్గారపు ముఖర్జీ, గుగులత సక్రు, బందే అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 31 (ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భ క్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ పట్ల అభిమానుల ఆనందోత్సాహం

## బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసిన అభిమానులు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త

ఆం ధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్.చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడం పట్ల నేరేడుచర్లలో మంగళవారం రాత్రి అభిమానులు ఆనందోత్సాహలతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో ప్రదర్శనగా స్థానిక ప్రధాన కూడలి వద్దకు వెళ్లి బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. చంద్రబాబు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో దీపావళి పండుగ ముందుగానే వచ్చిందని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, పోనుగోటి జంగారావు, వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్, సుంకర ప్రదీప్, చెరుకూరి తిరపతమ్మ, నిమ్మగడ్డ పూర్ణ చౌదరి, వేమూరి నాగదేవి, అల్లు రాజేశ్వరి, కనకమేడల రమణమ్మ, సులోచన, పచ్చా రత్నమ్మ, ఎన్.రాధ, పోలవరపు మణి, సిహెచ్.కవిత, కె.నారాయ ణమ్మ, ఆర్.రమ, వై.జయమ్మ, మన్నం దివ్య, కుంకు ఆదిలక్ష్మి, కుంకు రత్నమ్మ, మోహన్‌రావు, నారాయణచౌదరి, సామ సైదులు పాల్గొన్నారు.

### అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘా ముమ్మరం

# ఎంఎం పాలెం చెక్ పోస్టు వద్ద ఎమ్మెల్యే కారు తనిఖీ



**సత్తుపల్లి,నవంబర్ 21,ప్రభాతవార్త:** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ విష్ణు ఎస్. వారియర్ ఆదేశాల మేరకు కల్లూరు ఏసీపి బొజ్జా రామానుజం ఆధ్వర్యంలో మంగళవారం చెక్ పోస్టుల వద్ద నిఘా ముమ్మరం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ సరిహద్దు మండలాలైన సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ సరిహద్దులలో ఐదు పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఇట్టి చెక్ పోస్టుల వద్ద 24. గంటలు సరిహద్దుల నుండి అక్రమంగా మద్యం, డబ్బు తరలించే వ్యక్తులు మురియు వాహనాల పట్ల నిఘాను ముమ్మరంచేశారు. ఒకొక్క చెక్ పోస్టు వద్ద 10 చొప్పున రోజుకు మూడు బ్యాచ్‌లుగా 30 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.తెలంగాణలో పోలింగ్ తేదీకి కేవలం 8 రోజులే ఉండటం వల్ల నిఘాను మరింత పోలీసులు కట్టుదిట్టం చేశారు. దీనిలో భాగంగా సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గ్రామాలలో మంగళవారం గ్రామాలలో పర్యటనకు వెళ్లగా అంతర్రాష్ట్ర సరిహద్దు అయిన మేడిశెట్టివారి పాలెం వెళ్లగా, ఆయన కారును పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.

ఈ నియోజకవర్గం ఆంధ్రా సరిహద్దు కావడం వల్ల స రిహద్దు చెక్ పోస్టులైన మేడిశెట్టివారి పాలెంలో ఒకటి, వేంసూరు మండలం వె ంకటాపురం వద్ద చెక్ పోస్టు, పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద చె క్ పోస్టు, కల్లూరు మండలం షుగర్ ఫ్యాక్టరీ వద్ద చెక్ పోస్టు మరియు తల్లాడ మండలం పినపాక సమీపంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టులు సరిహద్దులలో ఉండటం వల్ల ఆంధ్రా వైపు నుండి మద్యం, నగదు, ఇతర రకాల ఏవైనా అనుమతిలేకుండా అక్రమంగా రవాణా చేసినట్లయితే వాటిని గుర్తించి ఎ న్నికల కమిషన్ ఆదేశాల మేరకు సీజ్ చేసే విధంగా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

# బిసిల సంక్షేమాన్ని విస్మరించిన కెసిఆర్: డా.కె.వి.కె



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో జనాభాలో సగ భాగం ఉన్న బిసిల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని బిసి సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బిసి,ఎస్సీ, ఎస్టి, మైనార్టి సంఘం జిల్లా కన్వీనర్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అధ్యక్షత సమావేశమైన పలు సంఘాల నాయకులు ఈ మేరకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లాలోని పది నియోజక వర్గాలకు చెందిన బిసి సంఘాల నాయకులు ముఖ్య మాట్లాడుతూ గత పదేళ్లగా బిసిలను కెసిఆర్ ఓటు బ్యాంక్‌కు మార్చుకు న్నారని ధ్వజమెత్తారు. వారికి హామీలు ఇవ్వడం అరకొరగా వాటిని అమలు చేయడం తప్ప పూర్తి స్థాయిలో వాటిని ఒక పథకానికైనా అమలు చేయలేదన్నారు. బిసి విద్యార్థులను చదువులకు దూరంచేశారని, అలాగే బిసి సంఘాల నాయకు లు రాజకీయంగా ఎదగకుండా అణగతొ క్కారని ఆరోపించారు. ఏ ఒక్కపథకానికైనా పూర్తిగా అమలు చేయకుండా మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ సోదరులకు సబ్సిడీపై గొర్రెలను ఇస్తామని వారిద్ద నుంచి డిడిలు కట్టించుకొని చాలా మందికి ఇప్పటి వరకు గొర్రెలు ఇవ్వకపోగా కటిన డిడిలు కూడా ఇవ్వడం లేదన్నారు. ముదిరాజ్ సోదరులకు చెరువుల్లో చేప పిల్లలు వదిలి వారిని మోసం చేశారన్నారు. వారికి అనేక వాగ్దానాలు చేసి వారిని మధ్యలోనే వదిలేశాడన్నారు. అలాగే రజక, మంగలి, గౌడ (గీత కార్మికుల) కుమ్మరి, కమ్మరి, వడ్రంగి వంటి కులవృత్తుల వారికి అండగా ఉంటానని వారిని నిండా ముంచాడన్నారు. బిసి విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రకటిం చి, పేపర్‌లీక్‌లు చేసి వారిని కూడా మోసం చేశారన్నారు. తల్లిదండ్రుల కష్టంతో పట్టణాల్లో కోచింగ్ సెంటర్‌లో చదువుకుంటున్న వారి పరిస్థితి మరింత ఘోరంగా తయారైందన్నారు. వారు ఇంటికి వెళ్లలేక ఉద్యోగాలు రాక తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ తన మాయమాటలతో గారడీ చేసి మోసగించని ఏ ఒక్కవర్గం కూడా లేదన్నారు. ( పతి వర్గాన్ని, ప్రతి కులాన్ని కెసిఆర్ తన వాగ్దానాలతో మభ్యపెట్టి ఓటు బ్యాంక్‌కు మార్చుకున్నాడన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో కెసిఆర్‌కు బిసి సంఘాలు సరైన గుణపాఠం చెప్పాలని, అందుకు తక్షణ వేదిక కాంగ్రెస్‌పార్టీనే అని నిర్ణయించారు. ఈ ఎన్నికలోనకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బిసి సత్తా చాటాలన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ మాత్రమే బిసిలకు అధికారంలో భాగస్వామ్యం క ల్పిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో అనేకమంది బిసి నాయకులకు కాంగ్రెస్ పార్టీ తగు గౌరవం ఇచ్చిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని తీర్మానిం చారు. జనరల్‌గా ఉన్న మూడు స్థానాల్లో ఒకటి పొత్తులో వామపక్షాలకు, మరోరెండు స్థానాల్లో కాంగ్రెస్ అగ్రనాయకులు పోటీ చేస్తున్నారని, ఎన్నికల అనంతరం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ పదవులు, నామినేటెడ్ పదవుల్లోనూ, మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాలయ కమిటీ చైర్మన్ , సొసైటీ, ఇతర పరిపాలన సంబంధం కలిగిన అన్ని పదవుల్లోనూ బిసి అధిక సంఖ్యలో భాగస్వామ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాదవ సోదరులకు గొర్రెలు, ముదిరాజ్‌లకు చేపల వేటకు, అమ్మకానికి సరైన మార్కెట్ సదుపాయాలు, రజకలకు, మంగలి సోదరులకు ఉచిత విద్యుత్, కమ్మరి, కుమ్మరి వృత్తిదారులకు జీరో వడ్డీతో అయిదు లక్షల రూపాయలకు రుణ సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గౌడ (గీత కార్మికులకు ప్రతి గ్రామంలో తాటి వనాల పెంపకం కోసం పది ఎకరాలకు కేటాయించాలని, వైన్, బార్ షాపులు అన్ని కూడా గౌడ వృత్తిపై ఆధారపడుతున్న వారికే కేటాయించాలన్నారు .ఈ సమావేశంలో బిసి సంఘం అధ్యక్షుడు బత్తినిమధుగౌడ్, నాయకులు గునగంటి వీరన్న, అరెంపుల లక్ష్మణ్, టి.రవి,తేజ, డి.శ్రావణ్, ఎ.భాను, శ్రీనివాస్, రాజేందర్, నాగేశ్వర రావు,విశ్వేరరావు, సోమశేఖర్, రాజశేఖర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలిన నాయకులు

**కురవి,నవంబర్21,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మరిపెడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు కురవి నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఎంపిపి గుగులోతు పద్మావతి, మండలపార్టీ నాయకులు బజ్జూరిపిచ్చిరెడ్డి, తోట లాలయ్య, ముండ్ల రమేష్, గార్లపాటి వెంకట్‌రెడ్డి, దొడ్డ గొవర్ధన్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, ఎంపిటిసి చిన్నం భాస్కర్, మేక నాగిరెడ్డి, తుకారం నాయక్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.






## ఇంటి నుండే ఓటు

### - ఓటు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే వంగా



**పెనుబల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ కొత్త నిబంధనల ప్రకారం వయో వృద్దులకు, వికలాంగులకు పోలింగ్ బూత్ వద్దకు వచ్చి ఓటు వేయలేని వారికి ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుండే ఓటు వినియోగించుకునే విధంగా కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చింది. అందులో భాగంగా 12-టి అనే దరఖాస్తును నింపి దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి వద్ద నుండే ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించింది. వియం. బంజర్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు ఇంటి నుండి కదల్లేని పరిస్థితిలో మంగళవారం ఎన్నికల సిబ్బంది వియం. బంజర్‌లోని ఆయన నివాసం వద్దకు వచ్చి ఓటు దరఖాస్తు చేసుకున్న వంగా సుబ్బారావు చేత ఓటు వినియోగించుకునేందుకు తగు సూచనలు చేశారు. ఆయన తన ఓటును ఇంటి వద్ద నుంచే వినియోగించుకున్నారు. ఎన్నికల కమీషన్ తెచ్చిన కొత్త నిబంధన పట్ల ఇలాంటి ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సత్తుపల్లిలో చోరి

### రూ.17 లక్షల విలువగల నగదు, బంగారం అపరహరణ



**సత్తుపల్లి,నవంబర్ 21,ప్రభాతవార్త:** సత్తుపల్లి పట్టణానికి చెందిన ఓ వ్యాపారస్థుడు తీర్థ యాత్రలకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి నగదు, బంగారు వస్తువులు, వెండి దాదాపు రూ. 17 లక్షల విలువైన సొమ్ము చోరి చేసిన సంఘటన సత్తుపల్లిలో సో మవారం రాత్రి జరిగింది. సత్తుపల్లి సీఐ జె. మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని విద్యానగర్ వీధికి చెందిన రతికంటి ప్రభాకర్‌రావు 19వ తేదీ కుటుంబ సభ్యులతో పంచరామాల యాత్రకు వెళ్లి తిరిగి 21వ తేదీ తెల్లవారు జామున ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. యజమాని, కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువాలోని రూ. 1 లక్షా 50 వేల నగదు, బంగారం 260 గ్రాములు, వెండి 1500 గ్రాములు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. ఇంట్లో లేని సమయంలో దొంగలు తాళాలు పగలగొట్టి పైన తెలిపిన వెండి, బంగారం వస్తువులు, నగదును దోచుకెళ్లారని బాధితుడు ప్రభాకర్‌రావు ఫిర్యాదు మేరకు సీఐ జె. మోహన్‌బాబు చోరి జరిగిన ఇంటికి మంగళవారం వెళ్లి పరిశీలించారు. దొంగతనం జరిగిన విధానాన్ని, ఇంటిని పరిశీలించి ఖమ్మం నుండి ఫింగర్ ప్రింట్స్ నిపుణులను రప్పించి పరిశీలించారు. చోరికి గురైన బంగారం మార్కెట్ రేటు ప్రకారం సుమారు రూ. 14 లక్షల 30 వేలు కాగా, వెండి సుమారు రూ. 1 లక్షా 12 వేలుగా, నగదు తో పాటు దాదాపు రూ. 12 లక్షల విలువైన ఆస్థి చోరికి గురైనట్లు బాధితుడు తెలిపారు. సీఐ మోహన్‌బాబు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుండి కామేపల్లి శివాలయంలో ఏకాదశి ఉత్సవాలు

కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త): కామేపల్లి శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఏకాదశి ఉత్సవాలను బుధవారం నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మెన్ గొట్టుపర్తి శివాజీ మంగళవారం తెలిపారు. శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం ఏకాదశి ఉత్సవాలకు ఇప్పటికే బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి (శివాలయం) దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం



జరిగిందన్నారు. గత ఎనిమిది దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాన్ని సిద్ధం చేసిన్నట్లు తెలిపారు. ప్రతి రోజు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఈనెల 22న ఆలయంలో శివనామ ఏకాహం, 23న హరేరామ నామ ఏకాహం, 26న పౌర్ణమి ని పురస్కరించుకుని సహస్ర 1008 దీపాలంకరణ నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని శివాజీ కోరారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన విద్యార్థులు

జాతీయ స్థాయిలో కూడా రాణించాలి
-డిఈఓ

నల్లగొండ అర్బన్, నవంబర్ 21 (ప్రభాతవార్త)

జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి అన్నారు. ఇటీవలి నిర్వహించిన జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి రోల్ప్లే కాంపిటీషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర స్థాయిలో మెరిపింపజేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పానగల్ విద్యార్థులను వారి గైడ్ టీచర్లను ఆయన కార్యాలయంలో అభినందించి మాట్లాడారు. ఈ నెల 4న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సిఆర్టి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్ ప్లే అండ్ ఫోక్ డాన్స్ కాంపిటీషన్లో హెల్త్ గ్రోయింగ్ థీమ్లో భాగంగా "హెల్త్ ఈజ్ వెల్త్ " అనే అంశంలో రోల్ ప్లే విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతిని అందుకున్నారు. పోటీలలో భాగంగా ఈ నెల 9న హైద్రాబాదు లోని ఎస్సిఆర్టి క్యాంపస్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి మొదటి స్థానం



సాధించారు. విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనకు వారిని ప్రోత్సహించి చక్కని శిక్షణను అందించడంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్య నారాయణ, రామనర్సయ్య, శోభారాణిలు కృషి చేయగా విద్యార్థినులను హైద్రాబాదులో పోటీలకు తీసుకువెళ్ళి ప్రోత్సహించిన పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రవీణ కుమారి , శోభారాణి గార్లను, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థినులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైనా ప్రతిభ ఉంటే ఎక్కడైనా విజయం సాధించగలరని నిరూపించారు పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు. హైద్రాబాదు లో ప్రైవేటు, కెజిబివి, ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు పోటీలలో పాల్గొన గా పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. వీరు డిసెంబర్లో దేశరాజధాని ఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారం రోజులు అక్కడే ఉండి వివిధ అంశాలలో దేశంలోని అనేక పాఠశాలల విద్యార్థులతో పోటీల లో పాల్గొని మంచి ప్రదర్శన ఇవ్వాలని, ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము అందిస్తామని, వారికి మంచి శిక్షణను కూడా అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లా డుతూ పాఠశాలకు ఇంత గొప్ప పేరు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏ పోటీలలోనైనా విజయం ముఖ్యం కాదని, తమ ప్రతిభను ప్రదర్శించడం కోసం లభ్యమయిన వేదిక ముఖ్యమని ఇదే తమ విద్యార్థులకు బోధించామని అన్నారు. తమకు సహకరించి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, విద్యార్థినుల తల్లిదండ్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# నిబద్ధతతో పని చేస్తేనే విజయం వరిస్తుంది - వెంకట్ రెడ్డి

నల్లగొండ అర్బన్, నవంబర్ 21 (ప్రభాతవార్త)

మనం చేసే ప్రతి పని పట్ల నిబద్ధత ఉంటేనే తప్ప అందులో విజయం సాధించలేమని చేతన స్కూల్ ప్రిన్సిపాల్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నార్కట్పల్లి గ్రామ పంచాయితీ సిబ్బందికి గౌరవ పురస్కారాల అందజేత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు పాలక వర్గం సభ్యులు కలిసి సమన్వయంతో పని చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచగలుగుతున్నాయని, ఇదే విధంగా సమన్వయం తో ఉంటే అంతటా విజయం సాధించగలమని అన్నారు. వెంకట్రెడ్డి మాట్లాడుతూ ఒక క్రికెట్ జట్టు గెలుపు పూర్తి దేశం యొక్క గెలుపు ఎలా అయితే జరుపుకుంటామో అదే విధంగా కార్మికుడు అలసత్వంతో ఉంటే భారత్ మొత్తం అలసత్వంతో ఉంటుందని జాగ్రత్తగా పని చేయాలని, ఒక విద్యార్థి విజయం తన విజయంతో పాటు కుటుంబం, మిత్రులు, బంధువులు,



గురువుల విజయంగా తన పాఠశాల విజయంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బందికి వారి విశిష్ట సేవలకు గౌరవ పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఆర్ చేతన హై స్కూల్ డైరెక్టర్ పుచ్చకాయల సునిత, జేస్మిన్, శ్రీనివాసులు, రాఘవేంద్ర, రఘుపతి రెడ్డి, మనోహర్, లక్ష్మీ, నాగలక్ష్మీ, నవ్య, రేవతి, బిందు, మంజుల, వనజ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల ఫుట్బాల్ విజేత ఎన్.జి.కళాశాల

నల్లగొండ అర్బన్, నవంబర్ 21 (ప్రభాతవార్త)

ఎంజియు వేదికగా జరిగిన అంతర్ కళాశాల ఫుట్బాల్ పోటీలలో నాగార్జున ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రథమ స్థానంలో గెలిచింది. గెలుపొందిన జట్టుకు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి బహుమతిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు త్వరలో జరుగనున్న అంతర విశ్వవిద్యాలయాల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. తదుపరి అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు



విశ్వవిద్యాలయం నుండి ప్రాతినిధ్యం వహించబోయే విద్యార్థులను స్పోర్ట్స్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, అభినందించారు. వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఐ యు టి కి ఎంపికైన చరిత్ర విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులు కావలి సింహాద్రి , పోలిశెట్టి ప్రశాంత్లను , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే.అరుణప్రియ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా॥దోమల రమేష్, డా॥శ్రీనివాస్ రెడ్డి, డా॥రామావత్ మురళి, ఇతర కళాశాలల్లో పీడిలు పాల్గొన్నారు





## సిఎల్పీ నేత భట్టివిక్రమార్క వాహనం తనిఖీ





నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త): రాష్ట్ర సిఎల్పీ నేత, మధిర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క వాహనం (కారు)ను మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు పోలీసులు తనిఖీ చేసారు. ఎన్నికల ప్రచారంలో నిమిత్తం హైదరాబాద్ నుంచి నేలకొండపల్లి మీదుగా ముదిగొండ వెళ్తున్న మల్లు భట్టివిక్రమార్క వాహనంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలీసులు ఆపి తనిఖీ చేసారు. ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. వాహనం తనిఖీకి సహకరించిన మల్లు భట్టివిక్రమార్కకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కామేపల్లిలో చిరు జల్లులతో కూడిన వర్షం



కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త): కామేపల్లిలో చిరు జల్లులతో కూడిన వర్షం మంగళవారం కురిసింది. దీంతో కోత కోసి ఉన్న వరి పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశంఉందని రైతులు వాపోతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో అకాలంగా కురుస్తున్న చిరు జల్లులతో కోసిన వరి పొలాలతో పాటు పూత, పిందెలతో ఉన్న మిర్చి, కంది పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు తెలిపారు.

## కాంగ్రెస్తోనే బిసిలకు న్యాయం



మహబూబాబాద్, నవంబర్21, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో బిసిలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.వినయ్కుమార్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళినాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి డిక్లరేషన్ అమలు చేస్తామన్నారు. బిజెపి మాత్రం బిసిల ఓట్లను దండుకునేందుకు బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని కపటప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్గాంధీ, ప్రియాంకగాంధీ సూచనల మేరకు బిసి డిక్లరేషన్ నిర్ణయం తీసుకున్నామన్నారు. బిసిలకు 34శాతం రిజర్వేషన్ కావాలని తాను ఇప్పటికే సుప్రింకోర్టులో కేసు వేశానన్నారు. బిసిల సంక్షేమానికి ఏడాదికి రూ. 20కోట్లు ప్రకటించి అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ఒకటే అని విమర్శించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు మద్య శ్రీనివాస్రెడ్డి, అనిల్కుమార్, నాయకులు వాసుదేవరెడ్డి, నిరుడి లక్ష్మినారాయణ, సురేష్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మిట్టకంటి రాంరెడ్డి, దేవరం ప్రకాష్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్




**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21 – ప్రభాతవార్త:**
పోలింగ్ ప్రక్రీయలో ఎటువంటి ఇబ్బందులకు తావులేని విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. సంయుక్త ఎన్నికల ప్రధానాధికారులు సర్ఫరాజ్ ఆహ్మద్, లోకేష్‌కుమార్, ఇతర ఉన్నతాధి కారులతో శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మంగళవారం ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పాల్గోన్నారు. ఈ సమీక్షలో వికాస్‌రాజ్ మాట్లాడుతు అత్యవసర సేవలను అందించే ఉద్యోగులు వారి ఓటు హక్కును ముందుగా వినియోగించుకో వడానికి ఎన్నికల సంఘం అవకాశమిస్తుందని, ముందస్తు ఓటు వినియోగానికి దరఖాస్తు చేసుకున్న వారికి రిటర్నింగ్ అధికారి కార్యాయలంలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఓటరుకు సమాచార స్లిప్‌లను అందించాలని, నూతన ఓటర్లకు అందించిన గుర్తింపుకు కార్డుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. అన్ని పట్టణ పోలింగ్ కేంద్రాల్లో, 60శాతం గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేయాలని, మిగిలిన కేంద్రాల ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రీయను పూర్తిచేసి, ఈవీఎం కమిషనింగ్‌ను ప్రారంభించాలన్నారు. దీనికి అవసరమైన శిక్షణను సిబ్బందికి అందించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఈవీఎం యంత్రాల డిస్ట్రీబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిషఫిర్యాదులను పరిష్కరించాలని, సభలు, సమావేశాలు,



ప్రచారానికి సంబంధించిన రాజకీయ పార్టీల అభ్యర్థనలకు అనుమతులు ఇవ్వాలన్నారు.



# నేడు హోం ఓటింగ్ ప్రక్రియ

## -పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21 :**
పినపాక నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం వారి సూచనల ప్రకారం దివ్యాంగులు(పీడబ్ల్యూడీ), 80 సంవత్సరాలుపై బడిన వారి కోసం హోం ఓటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మంగళవారం తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు 13 రూట్లలో మొత్తం 108 మంది ఇందులో దివ్యాంగులు 54 మంది, 80 పై వయస్సు గల వారు 54 మంది ఉండగా వీరికి హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు.

# వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

## - కలెక్టర్ ప్రియాంక ఆల

చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ సెంటర్‌లో వీడియో ఫుటేజిలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అంతరాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ట తనిఖిలకు ఏర్పాటు చేసిన 15 చెక్‌పోస్టుల్లో 24గంటల తనిఖిలకు షిఫ్టుల వారిగా మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ సూపరింటెండ్, వ్యవసాయ అధికారులతో టీంలను ఏర్పాటు చేశామన్నారు. చెక్‌పోస్టుల వద్ద వేగనియంత్రణకు బారికేడ్లను ఏర్పాటు చేయాలని, వాహనాల పరిశీలన సమయంలో తప్పనిసరిగా వీడియోగ్రఫి చేయాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ఇల్లెందు క్రాస్‌రోడ్డు వద్ద, అశ్వరావుపేట రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖిల నిర్వహణ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహనాల తనిఖీలపై రిటర్నింగ్ అధికారులకు ఫోన్‌లో పలు సూచనలిచ్చారు. ఈ కార్యమ్రంలో వెబ్‌కాస్టింగ్ నోడల్ అధికారి సూలోచనారాణి, తదితరులు పాల్గోన్నారు.

# హోం ఓటింగ్ ప్రారంభం



## - తొలి రోజు 268 మంది వినియోగం

**-నియోజకవర్గాల వారిగా ఓటింగ్ ఇలా(21వతేదీన):**

| నియోజవకర్గం | | వయోవృద్ధులు | దివ్యాంగులు |
|---|---|---|---|
| పినపాక | : | | |
| ఇల్లెందు | : | 44 | 09 |
| కొత్తగూడెం | : | 40 | 06 |
| అశ్వరావుపేట | : | 82 | 28 |
| భద్రాచలం | : | 43 | 16 |
| మొత్తం | : | 209 | 59 |

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21 – ప్రభాతవార్త:**
శాసనసభ ఎన్నికల్లో 80ఏళ్ల పైబడిన వయోవృద్దులకు, దివ్యాంగులకు ఇంటివద్ద ఓటింగ్ (హోం ఓటింగ్)ను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 21, 22 తేదీల్లో జిల్లాలో చేపట్టిన ఇంటి వద్ద ఓటింగ్‌లో 268మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఫారం 12డి ద్వారా జిల్లాలో 766మందికి ఇంటివద్ద ఓటింగ్‌కు అనుమతించగా వారిలో 80యేళ్ల దాటిన 484మంది వయోవృద్ధులు, 241 మంది దివ్యాంగులు, 41మంది అత్య వసర సేవల సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని రాజకీయ పార్టీలకు ఈ ఓటింగ్ సమాచారాన్ని అందజేశామన్నారు. మంగళవారం పటిష్ట బందోబస్తు, వీడియోగ్రఫి నడుమ దరఖాస్తు దారుల ఇంటింటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 766 ఓట్లలో 80యేళ్ల పైబడిన వారు 209, దివ్యాంగులు 59మంది వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. నేటితో హోం ఓటింగ్ ప్రక్రీయ ముగియనుంది.


# ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం

## ఎన్నికల సెక్టార్ అధికారి కంటిపూడి వెంకటేశ్వరరావు

**పినపాక, నవంబర్ 21, ప్రభాతవార్త**
నవంబర్ 30న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు ఎన్నికల సెక్టార్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని తన పరిధిలో ఉన్న 15 పోలింగ్ కేంద్రాలను మంగళవారం సంబంధిత బిఎల్‌ఓలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఓటర్లకు మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు రవాణాకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓటర్ లిస్టులో డబుల్ ఓటర్, మరణించి వారు, ప్రాంతాలు మారిన వారిని గుర్తించినట్టు తెలిపారు. తన సెక్టార్‌లో గుర్తించిన ఆరుగురు వృద్దులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటువేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల రహస్యంగా, పూర్తి కెమెరాలో రికార్డింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నియమాల ప్రకారం నిర్వహించనట్లయితే క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌ను కలిసిన కృష్ణ చైతన్య

**మధిర, ప్రభాతవార్త**




మధిరలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్‌ను బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్యం కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో యువత బీఆర్‌ఎస్‌కు అండగా నిలబడి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్‌తోనే యువతకు న్యాయం చేకూరుతుందన్నారు.

# ఓట్లలెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక పరిశీలన చేసిన కలెక్టర్

## కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21 – ప్రభాతవార్త:**
ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మంగళవారం పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కలెక్టర్ ప్రియాంక ఆల అకస్మికంగా పరిశీలించారు. కేంద్రంలో చేపట్టాల్సిన చర్యలపై రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఐరన్‌మెస్‌లను ఏర్పాటు చేయాలని, కేంద్రం లోపలికి వాహానాలకు అనుమతి లేదని వాటికి కేటాయించిన స్థలంలోనే పార్కింగ్‌కు అనుమతించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి ఏర్పాట్లతో ఈ నెల 25లోగా లెక్కింపు కేంద్రాన్ని అప్పగించేలా బాధ్యతల పర్యవేక్షణను ఆర్‌అండ్‌బీ ఈఈ భీంలా, సర్వే ల్యాండ్ రికార్డ్స్ కుసుమ కుమారికి కేటాయించినట్లు తెలిపారు.